# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28 జనవరి 2024 | 16 పేజీలు


## కోటి ప్రత్యంగిరా మహాయాగంలో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



2లో...

# సరిహద్దులు దాటుతున్న సబ్సీడి బియ్యం

దళారుల చెంతకు చేరుతున్న రేషన్ బియ్యం

డీలర్లపై కరువైన అధికారుల నిఘా



2 లో..

**మంథని - ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందించే సబ్సీడి బియ్యాన్ని మంథని ప్రాంతంలోని రేషన్ డీలర్లు దళారులతో కుమ్మకై ప్రజలకు చేరకుండా అక్రమార్కులకు చేర్చటంతో వారు ఈ సబ్సీడి బియ్యాన్ని సరిహద్దులు దాటిస్తూ జేబులు నింపుకుంటున్నారు. మంథని మండలంలోని రేషన్ దుకాణాల ద్వార పేద ప్రజలకు చేరాల్సిన సబ్సీడి బియ్యాన్ని దళారులు సేకరించి బియ్యం అక్రమ రవాణా చేసే వ్యాపారులకు విక్రయించగా వారు మండలంలోని అన్ని రేషన్ దుకాణాల్లో నుండి చేరిన బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా సరిహద్దులు దాటిస్తున్నారు.



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి

# స్వీప్ కార్యక్రమాలు

జిల్లాలో ఏప్రిల్ 15 వరకు బూత్ స్థాయి సమావేశాలు

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



2లో...

**కరీంనగర్, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్లు, అర్హులైన ఓటర్లందరు వారి ఓటు హక్కును వినియోగించుకుని రాష్ట్రంలో ఓటింగ్ శాతాన్ని పెంచడం కొరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి స్వీప్ యాక్టివిటి క్యాలెండర్ 2024ను రూపొందించారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 3 నెలల కొరకు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 15 వరకు బూత్ స్థాయి సమావేశాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న వారితోపాటు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గేటెడ్ కమ్యూనిటీలు, యువకులు, మహిళలు, థర్డ్ జెండర్‌లు, పిడడబ్ల్యూబీ, సనీయిర్ సిటిజన్‌లు, మొదలైన వారితో స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు షెడ్యూల్‌ను రూపొందించి విజయవంతం చేయడానికి ప్రత్యేక అధికారులను కూడా కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.

# మీ మానవతకు.. సెల్యూట్ పోలీస్ అన్న



2 లో..

ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ మహిళ నక్సలైట్‌కు రక్తదానం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జనరాణ్యంలో ప్రజల ప్రాణాలకు.. ఆస్తులకు భద్రత కల్పిస్తున్న పోలీసులు ఇక్కడ బేష్.. అక్కడ దండకారణ్యంలో విప్లవ గ్రూపులను ఏరివేతలో.. ప్రభుత్వాల ఆధేశాల మేరకు విధినిర్వాహణలో ఎదురుకాల్పులు జరిగి, చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న..


విషజ్వరాల పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి



16 లో..

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడి బియ్యం








మొదటి పేజి తురువాయి..

రేషన్‌బియ్యం టన్నుల కొద్ది ఇతర ప్రాంతాలు తరలిపోతున్నను సంబంధిత అదికారులు సరైన నిఘా లేకపోవటంలో అక్రమార్కులు నేరుగా రేషన్ బియ్యాని ్ని సరిహద్దులు దాటిస్తున్నారు. మంథని మండలంలోని సిరిపురం బ్యారేజీ మీదినుండి అక్రమార్కులు అర్ధరాత్రి తరువాత వ్యాన్లలో టన్నుల కొద్ది రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు తరిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రేషన్ బియ్యాన్ని పలు చోట్లలో విజిలెన్సు అధికారులు, పోలీసులు పట్టుకున్న సందర్బాలు ఉన్నను మంథని మండలంలో మాత్రం రేషన్ బియ్యం అక్రమ రవాణాను మాత్రం అధికారులు నిలువరించలేక పోతున్నారు. సివిల్ సప్లై శాఖ గోదాం నుండి రేషన్ దుకాణానికి చేరాల్సి రేషన్ బియ్యం నేరుగా కొన్ని రేషన్ దుకాణాల యజమానులు అక్రమార్కుల గోదాంలోకి తరలిస్తున్నారు. ఇంత బహిరంగంగా రేషన్‌బియ్యం దందా జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటం పట్ల పలువురు మిమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొంతమంది రేషన్ దుకాణాల నిర్వాహకులు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని నేరుగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినను ఆనాటి అధికారులు పట్టించుకోలేక పోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సైతం సదరు అక్రమ దారులు పాత పద్దతినే కొనసాగిస్తుండటంతో ప్రజలు తీవ్ర అసహానానికి గురవుతున్నారు. పేద ప్రజలకు చేరాలి ్సన రేషన్ వారికే చేరేవిధంగా సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా అక్రమంగా రేషన్‌బియ్యం దందా చేసేవారిపైన సరైన నిఘాను పెట్టి వారిపైన కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీసులు, విజిలెను ్స అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రలు కోరుతున్నారు. అదేవిదంగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించే మార్గాలపైన అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనఉంది.

# మీ మానవతకు.. సెల్యూట్ పోలీస్ అన్న

మొదటి పేజి తురువాయి..

మహిళ నక్సలైట్‌ను ఒక మనస్సున్న మానవతవాదిగా ఆసుపత్రికి తరలించి, రక్తదానం చేసి, ఆ మహిళ నక్సలైట్ ప్రాణాలు కాపాడిన పోలీస్ అక్కడ దండకారణ్యంలో బేష్.. మీ వృత్తి నిబద్దదతను సామాజిక బాధ్యత కోణంలో చాటిచెప్పిన పోలీస్.. ముందు మానవతవాది.. ఆ తర్వాత వృత్తి నిబద్దదత అని చాటిచెప్పిన సంఘటన శనివారం రాత్రి చత్తీసఘడ్ దండకారణ్యంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే చత్తీస్‌ఘడ్-తెలంగాణ సరిహద్దుల్లో సర్చ్ ఆపరేషన్ సమయంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఘటన స్థలంలో బులెట్ గాయంతో తీవ్ర రక్తస్రావం అవుతూ బాధపడుతున్న పార్వతి అనే మహిళ మావోయిస్టును గమనించిన పోలీసులు గరియాబంద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు తక్షణంగా రక్తం అత్యవసరమని, డాక్టర్లు చెప్పడంతో హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్ సింహ్ తన రక్తం ఇచ్చి ఆమె ప్రాణాలు కాపాడిన సంఘటన చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలలో పోలీసుల మానవతవాదాన్ని అన్ని వర్గాల ప్రజలు సోషల్‌మీడియాలో కొనియాడుతున్నారు. వృత్తిరిత్యా పొట్టకూటి కోసం పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు.. పాలకప్రభుత్వాల ఆధేశాలను తూచతప్పకుండా పాటించవల్సి ఉంటుంది. అదేవిధంగా అనాగారిన వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం చేయడానికి దోపిడి వ్యవస్థను నిర్మూలించడానికి విప్లవ పార్టీలలో పనిచేస్తున్న నక్సలైట్లు ముందుగా ఒక సాదారణ పౌరులే.. ఇక్కడ ఈ సంఘటనలో పోలీసులమన్న భావన వదిలి.. నక్సలైట్లు అన్న ఉద్యమ దృక్పథాన్ని వదిలి ఒక తోటి మనిషి ప్రాణప్రాయ స్థితిలో ఉన్న మరో సాటి మనిషి ప్రాణాలు కాపాడడం సర్వత్ర బేష్ అంటూ పోలీసుల తీరును కొనియాడుతున్నారు.



# ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*పరకాల, జనవరి 27, ప్రభాతవార్త*

నూతన ప్రభుత్వం ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రాధా న్యత క్రమంలో అమలు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల మండలంలోని పోచారం, పైడిపల్లి గ్రామా లలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవ నాలు శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంత రంఆయా గ్రామాలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగు తుందని టిపిఎస్‌సి చైర్మన్ నియమించి ప్రక్షాళన చేయడం జరిగిందని సంవత్సరంలోగా ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చ బోతుందని ప్రాధాన్యత క్రమంలో ప్రతి గ్యారంటీల హామీలను బాధ్యతగా తీసుకొని అమలు చేస్తా మని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పదిలక్షల వరకు లబ్ధి మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయణిస్తున్నారని గుర్తు చేశారు. అదేవిధంగా త్వరలోనే రేషన్ కార్డులు, కొత్త ఇండ్లు, పింఛన్లు, రుణమాఫీ లాంటి పథకాలను అమలు చేసి చూపిస్తుందని రేవూరి ప్రకాష్‌రెడ్డి భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలు కలిసిమెలిసి జీవించా లని అందరు ఐక్యమత్యంగా ఉన్న ప్పుడే గ్రామం అభివృద్ధి చెందు తుందని ఎమ్మెల్యే సూచించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు గ్రామ పరిపా లనను నిర్వీర్యం చేసిందని విమ ర్శించారు. గ్రామపంచాయతీలో ప్రజ లను పాలనపరంగా పెట్టిందని, చిల్లి గవ్వ బిల్లులు చెల్లించక సర్పంచ్‌లను గ్రామస్తులకు ముప్పు పిల్పులు పెట్టారని గుర్తు చేశారు. ప్రజలు ఈ ప్రజా ప్రభుత్వానికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఎంపిపి తక్కళ్లపల్లి స్వర్ణలత, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు

మొదటి పేజి తురువాయి..




జనవరి 27 నుండి ఫిబ్రవరి 5 వరకు గ్రామసభలు, వివిధ శాఖల ద్వారా ఓటర్ అవేర్నెస్, ఫిబ్రవరి 1 నుండి మార్చి 15 వరకు అన్ని మున్సిపాలిటీలు, మండల హెడ్ క్వార్టర్లలో ఆర్‌డబ్ల్యూఏ ప్రెసిడెంట్స్, గేటెడ్ కమ్యూనిటీ ఓటర్ ఎన్రోల్మెంట్, ఫిబ్రవరి 8న మండల కేంద్రాల్లో 2కె రన్, ఫిబ్రవరి 16న మున్సిపాలిటీలలో 2కె రన్, ఫిబ్రవరి 23న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బైక్, సైకిల్ ర్యాలీ, 29న కైట్ ఫెస్టివల్, ఫిబ్రవరి 6 నుండి 29 వరకు స్పెషల్ ఎస్‌హెచ్‌జి మీటింగ్స్, సమైక్య, మండల సమైక్య వివో మీటింగ్స్, ఏఎల్‌ఎఫ్, టీఎల్‌ఎఫ్ మీటింగులు మార్చ్ 5న అన్ని మండల కేంద్రాల్లో, మార్చ్ 13న అన్ని మున్సిపాలిటీలలో రంగోలి కాంపిటేషన్, ఫిబ్రవరి 1 నుండి ఏప్రిల్ 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలలో, మున్సిపాలిటీలలో ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు మున్సిపల్ కమీషనర్లు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌వోలు, బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు, బిల్ కలెక్టర్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి ప్రత్యంగిరా మహాయాగంలో పాల్గొన్న ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



మొదటి పేజి తురువాయి..

**మంథని - ప్రభాతవార్త:** కుర్తాళం పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో కుర్తాళపీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తు్న కోటి ప్రత్యాంగిరి మహాయాగంలో శుక్రవారం రాత్రి రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కదంపతులు, రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్ అల్లంరాజు దేవసేన దంపతులు పాల్గొన్నారు. మహాయాగంతో పాటు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం జగద్గురువుల ప్రవచనాలు విని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రా ష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ పాల్గొన్నారు.

# హేవీ లెసెన్స్‌లు లేని స్కూల్ బస్సుల డ్రైవర్లు..?

## -పట్టించుకోని సంబంధి అధికారులు..

## -తరచు జరుగుతున్న ప్రమాదాలు

*గణపురం, జనవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని ప్రైవేట్ పాఠశాల బస్సులపై అర్హతలేని డ్రైవర్లు ఉండడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. పాఠశాల బస్సు డ్రైవర్‌గా పని చేయాలంటే హేవీలైసెన్స్ పొందిన తర్వాత అర్హులై ఉండగా, లెర్నింగ్ లైసెన్స్, లైసెన్స్ పొంది, హేవీ లైసెన్స్‌లు లేకుండానే పాఠశాల బస్సులపై డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురిచేస్తున్నారు. రెండు రోజుల క్రితం ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు 30మంది విద్యార్థులతో పాఠశాలకు వస్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం, మద్యం సేవించి ఉండడంతో అదుపు తప్పి కాలవపైకి దూసుకెళ్లి ప్రమాదం తప్పిందని సంఘటన స్థలం వద్ద ఉన్న స్థానికులు తెలియజేశారు. ఎంతో నమ్మకంతో తమ పిల్లలను బస్సులలో పాఠశాలకు పంపిస్తుండగా అర్హతలేని డ్రైవర్‌లతో బస్సులు నడపడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అర్హత పొందిన సీనీయర్ డ్రైవర్‌లతో పాఠశాల బస్సులను నడిపించేలా రవాణాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఒంటరిగా తిరుగుతున్న మహిళలే లక్ష్యంగా

## దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

## సిసి కెమరాల ఫుటేజీ ఆధారంగా నిందితుల పట్టివేత



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

ఒంటరిగా తిరుగుతున్న మహిళలే లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సిరిసిల్ల రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పద్మనాభంపల్లి గ్రామానికి చెందిన సిద్ధన్న యదవ్వ, పెద్దగుండపల్లి గ్రామానికి చెందిన బోదాసు నరేష్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన 75 సంవత్సరాల రుద్రాపు పోషవ్వ అనే వృద్ధ మహిళ అనారోగ్యంతో ఈ నెల 12న జిల్లెళ్ల క్రాసింగ్ వద్ద ఆర్ఎంపి డాక్టర్ లింగారెడ్డి వద్దకు వెళ్లి చూయించుకొని, తిరిగి తన ఇంటికి నడిచి వెళ్తుండగా, గుర్తు తెలియని ఇద్దరు ఒక బైక్‌పై ఆమె దగ్గకు వచ్చి నిన్ను మీ ఇంటి వద్ద దిగబెడుతామని చెప్పగా, వారి మాటలు నమ్మి వారితో బండి మీద వెళ్లగా, వారు ఆమెను ఇంటి వద్ద దింపే క్రమంలో బలవంతంగా ఆమె మెడలోని పుస్తెల తాడును తెంపుకొని పారిపోయారని, పోషవ్వ తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఆ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నేరెళ్ల, జిల్లెళ్ల క్రాస్ రోడ్డు, మల్లాపూర్ దేవాలయం, తెర్లుమద్ది, మొర్రాపూర్ బదనకల్, పోత్గల్, ముస్తాబాద్, రేగులకుంట గ్రామాల్లో ఉన్న సిసి ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి బద్దెనపల్లి క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా కనపడిన వీరిని పట్టుకున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగనాలు చేయాలని భావించి, ఒంటరిగా ఉన్న మహిళలే లక్ష్యంగా దోపిడీకి పాల్పడుతున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. అనంతరం వీరిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిరిసిల్ల సిఐ సదన్ కుమార్, ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బంది నరేందర్, రాజశేఖర్, శ్రీనివాస్, అక్షర్‌లను ఎసీప అభినందించి, రివార్డులను అందజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చెప్పే మోసపూరిత మాటలను నమ్మవద్దని, మహిళలు ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సూచించారు.

# ద్విచక్ర వాహనం, కారు ఢీ

## మహిళకు తీవ్ర గాయాలు

## 3 నెలల పసికందు, మరొకరికి స్వల్ప గాయాలు

## ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తరలింపు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస నగర్ బస్సు స్టాఫ్ సమీపంలో శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. వీర్నపల్లి మండలానికి చెందిన సురేష్ పద్మ దంపతులు సిరిసిల్లలోని పిల్లల ఆసుపత్రికి మూడు నెలల పసికందును తీసుకెళ్లి వైద్యం చేయించుకొని, స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన సిద్దిపేట ఎఆర్ ఎఎస్ఐ జిల్లా లక్ష్మి నర్సాగౌడ్ స్విఫ్ట్ కారుతో ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ సంఘటనలో పద్మకు కుడి కాలు విరిగింది. మోకాలు చిప్ప పగిలి సంఘటన స్థలంలో పడిపోయింది. ఆమె భర్త సురేష్ స్వల్పంగా గాయపడ్డాడు. మూడు నెలల పసికందుకు కూడా గాయాలు అయ్యాయి. పద్మ పరిస్థితి విషమంగా ఉండగా, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. కాగా ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాకు చెందిన సిద్దిపేట ఎఆర్ ఎఎస్ఐ జిల్లా లక్ష్మినర్సాగౌడ్ తన కుమారుడి వివాహం కోసం పెళ్లి పత్రికలు పంచే క్రమంలో సిద్ధిపేటకు వెళ్లి అధికారులకు లీవ్ కోసం అర్జి పెట్టుకొని కారులో వెళ్తుండగా ఈ సంఘటన జరిగింది. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# నేడు మంత్రి శ్రీధర్‌బాబు రాక



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం నాడు రామగుండం వస్తున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు పెద్దపల్లికి వచ్చి, కలెక్టర్, ఇతర అధికారులతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొంటారు. అనంతరం రామగుండం వస్తారు. రామగుండంలో వివిధ స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని, రాత్రి 7గంటలకు బయలు దేరి మంథనికి వెళ్తారు. మంత్రి రాక సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగత ఏర్పాట్లు చేస్తున్నారు.

# నూతన వీల్ లోడర్‌ను ప్రారంభించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా కృషి భవన్ బేస్ వర్క్‌షాప్‌లో నూతన వీల్ లోడర్ యంత్రాన్ని శనివారం ముఖ్య అతిథిగా హాజరైన జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. కోమట్స్ కంపెనీ ద్వారా 4.5 కోట్ల వ్యయంతో 6.4 క్యూబిక్ మీటర్ల హైడ్రాలిక్ సామర్థ్యంతో ఆధునాతనమైన రక్షణ హంగులతో కొనుగోలు చేసిన ఈ యంత్రాన్ని ఓసిపి 3 ప్రాజెక్ట్‌కు అందించారు. మన ఓసిపి 3 ఉద్యోగుల సామర్థ్యంపైన ఉన్న నమ్మకంతో భారీ యంత్రాలను కొనుగోలు చేసి యాజమాన్యం అందిస్తుందని, యాజమాన్యం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని అన్నారు. అనుభవం కలిగిన ఉద్యోగులు యంత్రాల సామర్థ్యాన్ని వినియోగించుకుంటూ, పూర్తి పని గంటలు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ శ్యాంసన్, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, గని మేనేజర్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, బేస్ వర్క్‌షాప్ ఎస్ఇ రామకృష్ణ, ఇంజనీర్ ఉమా మహేష్, అడిషనల్ మేనేజర్ మనోజ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సంక్షేమాధికారి రాజు, యూనియన్ నాయకులు అన్నారావు, బేస్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ కృష్ణ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ సెక్రటరీ మహేందర్, ఎల్అండ్‌టి ప్రతినిధి మోహన్ రెడ్డి, ఇతర ఓసిపి 3 అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌కు చేరుకున్న మల్లన్న సాగర్ సాగునీరు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

యాసంగి పంటకు మల్లన్న సాగర్ నుంచి ముస్తాబాద్ మండలానికి సాగునీరు చేరుకుంది. దీంతో రైతుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లన్న సాగర్ నుంచి ముస్తాబాద్ మండలానికి వస్తున్న నీటికి ప్రత్యేక పూజలను శనివారం నిర్వహించారు. యాసంగికి రైతులకు నీరు లేక వరి పొలాలు ఎండిపోతాయని తెలిసి మండల నాయకులు కేకే మహేందర్‌ను కలిశారు. కేకే మహేందర్ రెడ్డి వెనువెంటనే మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని కలిసి రైతులకు సాగునీరు అందించాలని కోరుగా, స్పందించి మల్లన్న సాగర్ నుంచి ముస్తాబాద్ మండలంలోని పలు గ్రామాలకు నీటిని విడుదల చేసి అందించడం జరిగింది. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న కొంత మంది నాయకులు అసత్యప్రచారాలు చేస్తూ రైతులకు రైతు బంధు రాదు, రుణ మాఫీ కాదు అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారి మాటలు నమ్మవద్దని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి రుణ మాఫీ, రైతు బంధు ఖాతాల్లో జమా చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. మరికొద్ది రోజుల్లేనే ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చుతామని, రేవంత్ రెడ్డి మాట తప్పని మడమ తిప్పని నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, ఉచ్చిడి బాల్ రెడ్డి, యువత అధ్యక్షులు రంజాన్ నరేష్, అన్నం శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ మిరుదొడ్డి దేవయ్య, ఎద్దండి మహేందర్, మిరుదొడ్డి భాను, మామిండ్ల ఆంజనేయులు, కదిరి సత్యం గౌడ్, రాజమల్లు, వేణు తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు



# స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం

## మిన్నంటిన రోధనలు



**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన కైర నాగయ్య (55) సౌదీ దేశంలో 22 రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా, మృతదేహం శనివారం స్వగ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. నాగయ్య 8 సంవత్సరాల క్రితం సౌదీ అరేబియా వెళ్లి ఒక కంపెనీలో పని చేస్తుండగా, అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, గుండెపోటుతో మరణించాడు. గల్ఫ్ ఐక్యవేదిక నాయకులు దోకినేని కృష్ణ, మల్లేష్, గంగాధర్ తదితరులు మృతదేహం స్వగ్రామానికి రావడానికి కృషి చేశారు. మృతుడి భార్య గతంలోనే మృతి చెందింది. నాగయ్యకు కుమారులు మధు, వేణు, శశి ఉన్నారు. స్థానిక సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ సిర్రం తిరుపతి మృతదేహం ఇండియాకు రావడానికి కృషి చేశారు. మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, ఎంపిటిసి పులి రేణుక సత్యం, నాయకులు గొట్టే ప్రభాకర్ తదితరులు పరామర్శించారు.

# విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి, రుద్రంగి మండలాల్లో విద్యుత్ సరఫరాలో ఆదివారం అంతరాయం కలుగుతుందని చందుర్తి సెస్ ఏఈ మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33కెవి రుద్రంగి లైన్ మెంటెనెన్స్ (మరమ్మత్తులు) ఉన్నందున మల్యాల, రుద్రంగి, సబ్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న మల్యాల, చెరువుకుంటపల్లి, చందుర్తి, రుద్రంగి గ్రామాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అన్నారు. కావునా వినియోగదారులు సహకరించాలని అన్నారు.

# టిబిజికెఎస్ ఆవిర్భావ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేంద్ర కోశాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సభాధ్యక్షులుగా ఫిట్ సెక్రటరీ పులిపాక శంకర్ ముఖ్య అతిథిగా బ్రాంచి కార్యదర్శి మల్లారెడ్డి, సూపర్ వైజర్ అశోక్ పూలదండ వేశారు. ఈ సందర్భంగా కేంద్ర కోశాధికారి వెంకటేష్ మాట్లాడుతూ టిబిజికెఎస్ గుర్తింపు యూనియన్‌గా గెలిచిన తరువాత అనేక హక్కులను సాధించిందని అన్నారు. 19,463 నూతన ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెర్, గృహ రుణం పది లక్షలపై వడ్డీ చెల్లింపు, ఉచిత కరెంట్, ఉచిత ఎసి సౌకర్యం, పది రేట్లు మ్యాచింగ్ గ్రాంట్, ఫీజు రియంబర్స్‌మెంట్, అంబేద్కర్ జయంతి సెలవు దినం, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ ఆప్షనల్ సెలవు దినం, కార్మికుల తల్లిదండ్రులకు ఉచిత కార్పొరేట్ వైద్యం ఇలా అనేక హక్కులను, కోల్ ఇండియాలో సైతం లేని హక్కులను టిబిజికెఎస్ సాధించిందని అన్నారు. కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా ఉన్న, లేకున్న ముందుండి పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, రామ్మూర్తి, రామానుజం, సతీష్, రాజు, ప్రశాంత్, అశోక్, శ్రీనివాస్, చంద్రమౌళి, బాబురావు, రాజ్‌కుమార్, నాగరాజు తదితరులున్నారు.



## మానవాళికి స్ఫూర్తి ప్రదాత మహాత్ముడు

### జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహం ఆవిష్కరణ



**కోరుట్ల, ప్రభాతవార్త**

మానవాళి మనుగడ జాతిపిత మహాత్మగాంధీ జీవితం స్ఫూర్తినిస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నరి ్సంగరావు అన్నారు. పట్టణంలోని గాంధీరోడ్ అయిలాపూర్ దర్వాజ ప్రాంతంలో రంజిత్ యువసేవా సమితి హడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రము కోసం భారత జాతి మహాత్ముడి నాయకత్వంలో అహింస పద్ధతిలో పోరాడి విజయం సాధించిన విషయం గుర్తు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, విగ్రహదాత తిరుమల గంగాధర్‌వసంత, కౌన్సిలర్ రుద్ర సుజాతశ్రీనివాస్, ఎంబేరి నాగభూషణం, పట్టణాధ్యక్షుడు గంగాధర్, నాయకులు నయీం, మచ్చ కవిత, ప్రజలు,రంజిత్ యువసేవా సమితి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## "గావ్ ఛలో బస్తీ ఛలో అభియాన్" పల్లెకు పోదాం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పేదల సంక్షేమం, మహిళా సాధికారత, అంతర్గత, బాహ్య భద్రత, సాంస్కృతిక పునరుద్ధరణ, విదేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచడం వంటి అనేక రంగాలలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 10సంవత్సరాలుగా ఊహాకు కూడా అందని అసాధారణ అభివృద్ధి సాధించిందని రాష్ట్ర నాయకులు రంజిత్‌మోహన్, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణలు అన్నారు. పట్టణంలోని వర్క్‌షాప్ కోరుట్ల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి దార్శనికతను కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోని తీసుకెళ్లడం ద్వారా 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల మద్దతు కూడగట్టి యావత్ దేశ ప్రజల విశ్వసాన్ని చూరగొనుటకు ఇటి కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాగిల్ల సత్యం, యాదగిరి బాబు, దళితమోర్చ నాయకులు చంద్రశేఖర్, మండల అధ్యక్షులు, మండల కన్వీనర్లు, కోకన్వీనర్లు, పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతి బాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ వార్షికోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని సప్తగిరికాలనీలోని మహాత్మ జోతి బాపూలే బిసి వెల్ఫేర్, రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీ వార్షికోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న సొసైటీ సేవలను అభినందించారు. భావి తరాలకు ఆదర్శంగా ఉండి దేశ అభివృద్ధికి భాగస్వామ్యులు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక క్యాక్రమాలు అలరించాయి. తదనంతరం పలు పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులున్నారు.



## పోలీసు కళాకారులు బృందం చే అవగాహణ



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో జిల్లా ఐపీఎస్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు మండల ఎస్.ఐ ఇంద్రకరణ్ రెడ్డి అధ్వర్యంలో పోలీసు కళాకారులు బృందం చేత అవగాహణ కల్పించారు.ఈ మేరకు పోలీసు కళాబృందం సామాజిక రుగ్మతలు,సైబర్ నేరాలపై,మూఢనమ్మకాలు, హండ్రెడ్ డైల్ ,పొలిసు చట్టాలపై పోలీసు కళాకారుల బృందం పాటల,నాటికల ద్వారా గ్రామస్తులకు అవగహణ కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీసు కళాకారుల బృంద సభ్యులు కమల్ ఇస్లావత్,గడ్డం రమేష్,సత్తయ్య,సతీష్,కాంతయ్య,హనమంతు,డప్పు లక్ష్మణ్ సర్పంచ్,ఎంపీటీసీ,వార్డుసభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాలన్ని ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రారంభించనున్నారు. గతంలో ఉన్నటువంటి కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానిక పాఠశాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త భవనాన్ని నిర్మించారు. ఇందుకు సంబంధించినటువంటి ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరుగనుంది.

### కార్యాలయం ప్రారంభోత్సవంపై అభ్యంతరాలు

గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవంపై గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ముల్కాల కొంరయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. నిర్మాణం అసంపూర్తిగా ఉండగానే పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం తన ఉనికి కోసమే పాలక వర్గం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ముల్కల కొంరయ్య ఆరోపించారు.

## దేవంపల్లి సొసైటీ చైర్మన్‌పై వీగిపోయిన అవిశ్వాసం




**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని దేవంపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కసిరెడ్డి లతపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని, తిరిగి దేవంపల్లి సొసైటీ చైర్మన్‌గా కసిరెడ్డి లత కొనసాగనున్నట్లు డీసీఓ రామనుజచార్యులు శనివారం తెలిపారు. దేవంపల్లి సొసైటీ పరిధిలోని పచ్చునూర్, దేవంపల్లి, లలితాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ చెందిన సొసైటీ డైరెక్టర్లు ఇటీవల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవిశ్వాసం పెట్టారు. దేవంపల్లి సొసైటీలో డీసీఓ ఆధ్వర్యంలో అవిశ్వాసంపై సమావేశం ఏర్పరిచినప్పటికీ 9మందితో కూడిన సభ్యుల ఫోరం నిండకపోవడంతో అవిశ్వాసం వీగిపోయిందని జిల్లా అధికారి తెలిపారు. ఇచ్చిన గడువులో ఆరుగురు సభ్యులు మాత్రమే సమావేశాని వచ్చారని, మిగితా ముగ్గురు సభ్యులు రాకోవడంతో చైర్మన్ పదవిపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందన్నారు.

తిరిగి దేవంపల్లి సొసైటి చైర్మన్‌గా కసిరెడ్డి లత కొనసాగుతున్నట్లు తెలిపారు. దేవంపల్లి సొసైటీ చైర్మన్ పదవిపై ప్రభుత్వ నాయకుల అండతో సంఘం డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నేతల పంతాన్ని నెగ్గించుకున్నారని ఆయా గ్రామాల రైతులు ప్రజలు అంటున్నారు.




## పీఆర్బీయం జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని పీఆర్బీయం జూనియర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణ ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు రోడ్లపై వాహనాలపై ప్రయాణించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియామాలపైన ఎస్సై కిరణ్‌కుమార్ విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు వాహనాలు నడిపేటపుడు ఎదుటి వారి తమ యొక్క భద్రతను దృష్టిలో పెట్టుకోవాలని, సిగ్నల్ ఉన్న కూడలి వద్ద సిగ్నల్స్‌ను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం పొందిన కార్యదర్శికి సన్మానం



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్ గ్రామ పంచాయితి కార్యదర్శి పాతర్ల నవీన్ కుమార్ 75 గణతంత్ర సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం పొందారు. ఈమేరకు పీఏసీఎస్ చైర్మెన్ చింతకుంట సాయిరెడ్డి కార్యదర్శి నవీన్‌ను శాలువతో సన్మానించారు. గ్రామనికి సేవలు అందిచినందకు గ్రామస్తుల సహాకారంతో ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం పొందానని సంతోషం వ్యక్తం చేశారు.

## పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త: మండలంలోని పైడిమడుగు గ్రామనికి చెందిన తురగ భీమ్‌రెడ్డి,అడేపు లక్ష్మి,దేవనపల్లి రాజం,దుంపల లక్ష్మన్‌ల ఇటీవల మరిణించగా వారి కుటంబ సభ్యులను సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. అయన వెంట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్థన్,మాజీ ఎంపీటీసీ అసిరెడ్డి రాజేశం, దొమ్మటి నరేంధర్, రాజరెడ్డి, రాకేష్, అశోక్,సత్యంరెడ్డి,మోహన్‌రెడ్డి,జగదీశ్వర్ ఉన్నారు.



## రెడ్డి కలం మాస పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
రెడ్డి కలం మాస పత్రిక క్యాలెండర్‌ను శనివారం జగిత్యాలలోని తన నివాసంలో రెడ్డి కలం మాస పత్రిక 2024 సంవత్సరంను టి.జీవన్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది.రెడ్డి కుల బాంధవులు సమస్యల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మాసపత్రిక ఎడిటర్ చింతిరెడ్డి కొండల్ రెడ్డిని అభినందించారు.రెడ్డి కుల బంధవులు పత్రికలో సభ్యత్వం తీసుకొని పత్రిక అభివృద్ధి కృషి చేయాలన్నారు.దాదాపు నాలుగు రాష్ట్రాలకు విస్తరించడం చాలా సంతోషం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి రెడ్డి,మందాడి మహేంధర్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు గంగాధర్‌కు జాతీయస్థాయిలో అవార్డు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
అడ్ల గట్ట గంగాధర్ టిఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు అంగులీయ అబాకస్ నిపుణుడైన గంగాధర్‌కు జాతీయస్థాయిలో అరుదైన అవకాశం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యూకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం వారు జాతీయస్థాయిలో జనవరి 29 నుండి 31 వరకు స్కూల్ లీడర్షిప్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి స్కూల్ లీడర్ యందు సెమినార్ నిర్వహిస్తున్నారు.ఈ సమావేశంలో టీచింగ్ లెర్నింగ్ ప్రాపెస్ డెవలపింగ్ ఫింగర్ అబాకస్ మ్యాథమెటికల్ మిషన్ ఫర్ సుప్రీం విజన్ సెమినార్ ప్రెసెంటేషన్ పేపర్ సమర్పించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ జగన్మోహన్‌రెడ్డి,సెక్టోరియల్ ఆఫీసర్ కొక్కుల రాజేష్,వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు,పాఠశాల సహచర ఉపాధ్యాయులు జలేంధర్,ఆనంద్‌రెడ్డి,కుమారస్వామి,సంధ్యారాణి,శారదలు అభినందించారు.

## సిఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రారంభం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం సిఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘం సౌజన్యంతో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఎమ్మార్ ఫౌండేషన్ ఫౌండర్ నక్క లక్ష్మణ్ (ఎన్ఆర్ఐ) మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చదవాలి ప్రతి ఒక్కరు ఎదగాలి బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో గ్రామ అంబేద్కర్ భవన్‌లో నర్సరీ నుండి పదవ తరగతి పిల్లలకు ఉచితంగా ట్యూషన్ ఫౌండేషన్ ద్వారా చెప్పబడుతుందన్నారు.ఈ ట్యూషన్ పిల్లలు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని ఆయన కోరారు.అనంతరం పిల్లలకు కల్చరర్స్ ప్రోగ్రామ్స్ ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కమిటీ సభ్యులు నలువాల రాజయ్య,గంగనర్సయ్య,నీలం గంగారాం,నక్క వెంకటేష్,నక్క సతీష్,ఈదుల గంగారాం,ఈదుల రాజు,నక్క అజయ్,టీచర్స్ గిరిధర్,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.




## దేశానికి గ్రామాలే పట్టుకొమ్ములు గ్రామాల అభివృద్ధికి కేసిఆర్ నిరంత కృషి

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
దేశానికి గ్రామాలే పట్టుకొమ్ములని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల నియోజకవర్గ సర్పంచుల,ఉపసర్పంచ్‌లను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు డా.సంజయ్‌కుమార్,రాధిక,జెడ్పిచైర్మన్ దావ వసంతసురేష్,మాజీ లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్,అనంతరం ఎమ్మెల్యే దంపతులను సత్కరించిన సర్పంచులు,ఉపసర్పంచులు.అనంతరం సర్పంచ్‌లు,ఉపసర్పంచ్‌లతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దంపతులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కెసిఆర్ నిరంతరం కృషి చేశారు.దేశానికి గ్రామాలే పట్టుకొమ్ములు అని నమ్మిన వ్యక్తి కెసిఆర్.కరోనా కష్ట సమయంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను కాపాడిన ఘనత సర్పంచులు,ఉప సర్పంచ్లది.పచ్చదనం పరిశుభ్రతలో తెలంగాణ గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి.జాతీయ స్వచ్ఛ సరేక్షణలో జాతీయ స్థాయిలో జగిత్యాల జిల్లా రెండవ స్థానం రావడంలో సర్పంచులు,ఉపసర్పంచిల,ప్రజా ప్రతినిధులు పాత్ర చాలా గొప్పది.కేంద్రం ప్రభుత్వం నిధుల విడుదల జాప్యంతో సర్పంచులకు కొంత ఇబ్బంది తలెత్తింది.ప్రతి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమంలో నన్ను ఆదరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.నేడు గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయి.పల్లెలకు వలసలు పెరిగాయి.గల్ఫ్ వెళ్లిన వారు పల్లెకు తిరిగి వస్తున్నారు.ఉన్న ఊరికి ప్రథమ పౌరుడిగా సేవా చేసే అవకాశం రావడం,సర్పంచ్ పదవి అనేది చాలా గొప్పది అని అన్నారు.గతంలో ఏ సర్పంచ్ చేయని అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ సమయంలో చేయడం చాలా గొప్ప విషయం అని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే కాలం అని అన్నారు.సర్పంచుల పదవి కాలం పూర్తి అయినా ప్రజా జీవితంలో ప్రజలకు సేవా చేస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకుజాన్,గొడిసెల గంగాధర్,గుర్రాల రాజేంధర్‌రెడ్డి,మహిపాల్‌రెడ్డి,అనుపురం శ్రీనివాస్,ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్,మహేష్,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ సుధాకర్‌రావు, సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిమగల దేవుడు అయోధ్య రాముడు

అయోధ్యలోని రామచంద్రస్వామికి సమర్పించిన ఒడిబియ్యాన్ని రామాలయంలో భక్తులకు వితరణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
అయోధ్య రాముడు మహిమగల దేవుడిని,కోరిన కోర్కెలు తీర్చే ఆ రాముని దీక్ష తీసుకొని అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నామని కథలాపూర్ మండలం దుంపెట గ్రామానికి చెందిన రమేష్ అన్నారు.ఈ సందర్భంగా అయోధ్య శ్రీరాముని దర్శించుకొని జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు శ్రీరామ భక్తులు ఘనంగా స్వాగతం పలికి జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఒడిబియ్యాన్ని సమర్పించిన ఒడిబియ్యాన్ని భక్తులకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రామాలయంకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నుండి తీసుకువచ్చిన ఒడిబియ్యాన్ని ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాముని ఆలయ శిలాన్యాస్ సందర్భంగా అయోధ్య వెళ్లి పూజించామని తాము కోరిన కోర్కెలను తీర్చడంతో 28 రోజుల పాటు శ్రీరామ దీక్షలను తీసుకుని తన మిత్రులతో కలిసి అయోధ్య దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు.రాముని అనుగ్రహాన్ని అందరికీ పంచేందుకు ఒడిబియ్యాన్ని ప్రసాదాలను తీసుకువచ్చామని తెలిపారు.రాబోయే రోజుల్లో అయోధ్య రాముని దీక్షల ప్రచారాన్ని ముమ్మరంగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్ నాయకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, న్యాయవాది ఎస్పీ సుబ్రహ్మణ్యం,పద్మాకర్ అశోక్‌రావు,సంపూర్ణ చారి,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,తవుటు రాంచంద్రం,అరుణ్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## నూతన నియామకం



**ధర్మపురి,ప్రభాతవార్త :**
ధర్మపురి మండలం మున్నూరుకాపు ఉద్యోగ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా శీలం రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా బక్కశెట్టి మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా అయ్యోరి వినోద్,ఉపాధ్యాక్షులుగా చల్ల గంగన్న,పులిశెట్టి సురేష్, కోశాధికారిగా బుక్క మహేష్‌లు ఎన్నికైనారు.సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధితోపాటు సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం కోసం తమవంతు కృషి చేస్తామని అన్నారు.

## బుగ్గారం గ్రామసభ ఏర్పాటు చేయండి

ఎంపివోకు చుక్క గంగారెడ్డి వినతి




**బుగ్గారం,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అధికారి అఫ్జల్ మియాను ప్రముఖ ఉద్యమకారుడు,విడిసి కోర్ కమిటీ చైర్మన్,టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి కోరారు.శనివారం ఆయన ఎంపివోకు వినతి పత్రం అందజేశారు.గత అక్టోబర్ 9న గ్రామ ప్రజలు తరలివచ్చి మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థన పత్రం అందజేసి గ్రామ సభ ఏర్పాటు చేయాలని కోరామన్నారు.ఈ ఫిబ్రవరీ 1తో పాలకవర్గం కాలపరిమితి ముగిసి స్పెషల్ ఆఫీసర్ పాలన వస్తుందన్నారు.పంచాయతీ కార్యదర్శి నరేంధర్‌ను పలుమార్లు సంప్రదించినా గ్రామ సభ ఏర్పాటు చేయడం లేదన్నారు.నేటి వరకు అట్టి అభ్యర్థనపై గ్రామసభ నిర్వహించకపోవడం వలన శనివారం మరోసారి చుక్క గంగారెడ్డి వినతిపత్రం అందజేశారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన చల్‌గల్ గౌడ సంఘం నాయకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కలిసి ఫిబ్రవరీ 6వ తేదిన రేణుక ఎల్లమ్మ పట్నాలు ,బోనాలు జాతర కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లరాజన్న,తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :
పట్టణానికి చెందిన బిఆర్ఎస్‌వై నాయకుడు తుమ్మనపల్లి రాజు, ఎం.శిరీష్‌కుమార్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మార్గం గంగాధర్, కౌన్సిలర్ మర్రి సహదేవ్, పిప్పెర రాజేష్, చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఆరిసె మురళి, రాంప్రసాద్, జక్కని కుందన్, సత్యనారాయణ, సురేష్, జెట్టి లక్ష్మన్, షేక్ మహ్మద్, పాల్గొన్నారు.

## పాటిమీది తండాలో హెల్త్ క్యాంప్




మెట్‌పల్లి – ప్రభాతవార్త :
పద్మపాణి సోసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలోని పాటిమీది తండా గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం హెల్త్ క్యాంప్‌ను సర్పంచ్ జరుపుల బుజ్జి గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 50మంది ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.అంజితరెడ్డి, డా.కృష్ణవేణి, పంచాయితీ కార్యదర్శి రాణా ప్రతాప్, హెల్త్ సూపర్‌వైజర్ అచ్యుత్‌రావు, ప్రభావతి, ఎఎన్ఎంలు సుజాత, ఆశ కార్యకర్తలు లక్ష్మి, లావణ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే విజయ రమణ రావు

### ఎస్‌సి కమ్యూనిటి భవన నిర్మాణానికి శంఖుస్థాపన

ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండలంలోని ఉప్పరపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు గెలుపొందాక మొదటిసారి ఉప్పరపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. గ్రామంలో సిడిపి రూ. 5 లక్షల నిధులతో ఎస్‌సి కమ్యూనిటి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రానున్న ఐదు సంవత్సరాలలో ఉప్పరపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, అలాగే సిఎం రేవంత్ రెడ్డి కృషితో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అర్హులకు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె ఓదెలు, ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరికాంత్, పల్లె రాంరాజు, రాజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి



మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :
పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఇరువురి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. కాగా పట్టణానికి చెందిన మిరియాల లక్ష్మికాంతారవు సతీమణి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను జువ్వాడి పరామర్శించి తనసంతాపాన్ని తెలియజేశారు. అలాగే పట్టణానికి చెందిన పొచంపల్లి ఆశమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. అలాగే మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన పుప్పాల గంగాధర్ తండ్రి వెంకట నర్సయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జువ్వాడి పరామర్శించి తన సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సన్మానించిన మోహన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :
నూతనంగా గవర్నర్ కోటలో ఎన్నికైన తెలంగాణ ఉద్యమ రథసారథి జనసమితి పార్టీ అధ్యక్షుడు ప్రో.కోదండరాంను కోరుట్ల నియోజకవర్గ జనసమితి ఇంచార్జి, రాష్ట్ర రైతు నాయకుడు కంతి మోహన్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, నాయకులు రెబ్బటి మల్లయ్య, నాయకులు కంతి రమేష్, తరుణ్, నరేంధర్, గంగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం




ఇబ్రహీంపట్నం – ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్ ఇటీవల గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా శనివారం అధ్యాపక బృందం, విద్యార్థులు మెమోంటో, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖాదీ గ్రామోద్యోగ బండార్ ను సందర్శించిన ఇందుర్తి విద్యార్థులు

ఓదెల, ప్రభాత వార్త: : ఓదెల మండలంలో ఇందుర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులను మహాత్మా గాంధీ ఖాదీ గ్రామోద్యోగ బండార్ ని సందర్శించినారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాధా తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాధా మాట్లాడుతూ.... ప్రతి నాలుగవ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా మా పాఠశాల విద్యార్థులను వావిలాల గ్రామంలోని మహాత్మ గాంధీ గ్రామోద్యోగ బండార్ ను సందర్శించడానికి తీసుకెళ్లామని, ఇందులో విద్యార్థులు పత్తి నుండి దారం తయారీ, డైయింగ్, వస్త్రం తయారు, రాట్నం ద్వారా దారం తయారీ, హ్యాండ్ లూమ్ తదితర అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించామని హెచ్ఎం జెట్టి రాధా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## చెక్‌ముకి టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వెల్లుల్ల విద్యార్థిని



మెట్‌పల్లి – ప్రభాతవార్త :
జన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండలంలో చెక్‌ముకి టాలెంట్ పరీక్షలు శనివారం నిర్వహించి వెల్లుల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని జి.మహాలక్ష్మి ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. కాగా జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికైన విద్యార్థిని మహాలక్ష్మిని పాఠశాల హెచ్ఎం రవీంధర్, సైన్స్ ఉపాధ్యాయులు రవీంధర్, జగదీశ్వర్, చంద్రయ్యలు అభినందించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం



మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :
భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా రెండవ సారి ఎన్నికైన సందర్భంగా మోరపల్లి సత్యనారాయణను మెట్‌పల్లి బిజెపి పట్టణాశాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణకు పలువురు మెట్‌పల్లి బిజెపి శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, పట్టణా ప్రధాన కార్యదర్శి కుడుకుల రఘు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండలం అబ్బపూర్ గ్రామంలో శనివారం రోజున మేడారం ఆరోగ్య కేంద్రం నుండి మండల వైద్యాధికారిని సుస్మిత ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి సర్వే చేస్తూ,వైద్య శిబిరంలో 0-14 సంవత్సరాల పిల్లలకు దగ్గు,జలుబు,జ్వరం పరీక్షలు చేస్తూ,వృద్ధులకు బీపీ,షుగర్ పరీక్షలు కీళ్ల నొప్పులకు పరీక్షలు నిర్వహించి,ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ ఈర్ల మల్లేశం,సూపర్వైజర్,ఏఎన్ఎం కరుణ,ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఎంపీ సీటు కైవసం చేసుకునేందుకు కసరత్తులు

## మాజీ ఎంపీ బోయినపల్లితో బీఆర్ఎస్ నేతల సమావేశం





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :**
పార్లమెంట్ ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడంతో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో బీఆర్ఎస్ నాయకులు సమావేశాలు నిర్వహించడంతో పాటు పలు అంశాలపై దిశా నిర్దేశం చేస్తూ గెలుపే లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న 40 మండలాలు మున్సిపాలిటీల్లో విస్తృతంగా పర్యటన చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు రూట్ మ్యాప్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. పార్లమెంట్ ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్.రమణ, భానుప్రసాద్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్‌ఖుమార్, రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, చల్మెడ లక్ష్మీనరసింహారావులు వ్యూహ రచన చేస్తున్నారు. ఎంపీ కలిసిన వారిలో బీఆర్ఎస్ కరీంనగర్, సిరిసిల్లా జిల్లాల అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, తోట ఆగమ్మ, ఇతర ముఖ్యనాయకులు, వీర్ల వెంకటేశ్వరరావు, సిద్ధం వేణు, ఏనుగు రవీందర్‌రెడ్డి, జక్కుల నాగరాజుయాదవ్, పొన్నం అనిల్‌గౌడ్, దూలం సంపత్‌గౌడ్, తిరుపతినాయక్, పూర్ణచందర్, కేమసరం తిరుపతి, పర్శారం మధు, క్రాంతి, అరుణ్, వంశీధర్‌రెడ్డి, రాజు, శ్రీకాంత్, ఈర్లపల్లి రాజు, అజయ్, రాజు, సాయికృష్ణ, సికిందర్, హరీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

## పలు గ్రామాల సర్పంచులకు సన్మానం

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి కునారపు రేణుక దేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈనెల ఆఖరున సర్పంచుల పదవికాలం ముగుస్తుండడంతో గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై సర్వసభ్య సమావేశంలో అధికారులకు విన్నవించిన సర్పంచులు సర్వసభ్య సమావేశంలో 18 అంశాలపై దీనిలో ప్రధానంగా రైతులు ఎదుర్కొంటున్న మొగి పురుగు పై వ్యవసాయ శాఖ స్పందించి తెగులు మూలంగా నష్టపోకుండా ఉండే చర్యలు తీసుకోవాలని, అలాగే ఎస్ఆర్ఎస్పి డి - 86 కెనాల్ ద్వారా సాగునీటిని పంటలకు ఏప్రిల్ 20 వరకు కొనసాగించే బాధ్యత సంబంధిత అధికారులు తీసుకోవాలని, అదే విధంగా మిషన్ భగీరథ నీటి నిర్వహణ గ్రామాల్లో సరిగా లేదని సమస్యలు ఇంకెప్పుడు పరిష్కారం చేస్తారని అడగగా కొంత మంది నీటిని వృధా చేయడం మూలంగా సమస్య తలెత్తుతుందని, దీనిని స్థానికులతో సమన్వయం చేసుకుని పరిష్కరించుకోవాలని సంబంధిత ఏఈ సూచించారు. సర్పంచులు గ్రామాలలో చేసిన పనులకు బిల్లుల విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. వివిధ శాఖల ప్రగతి నివేదికలు చదవి వినిపించారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో సమావేశం అనంతరం సర్పంచులకు సన్మాన కార్యక్రమం చేపట్టి వారికి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, సూపరింటెండెంట్ శ్రీధర్, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రణాళిక శిక్షణ కార్యక్రమం



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండలంలో మొరంపల్లిబంజర రైతు వేదిక నందు ఐటీసీ బంగారు భవిష్యత్తు, వాష్ సంస్థలు సంయుక్తంగా డీఎల్‌పీవో ఆధ్వర్యంలో గ్రామకార్యదర్శులకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయడంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐఆర్డీ హైద్రాబాద్ నుండి శిక్షకుడిగా కే.ఉపేందర్ విచ్చేసి గ్రామకార్యదర్శులకు ఏఏ అంశాలను పరిగణలోకి తీసుకుని గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను తయారు చేయాలో వివరించి శిక్షణ ఇచ్చారు. డీఎల్‌పీవో పవన్ మాట్లాడుతూ .. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు, కార్యదర్శుల విధినిర్వహణ, అభివృద్ధి తయారీలలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఐటీసీ వారు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఐటీసీ ఛీఫ్ మేనేజర్ చెంగల్‌రావు మాట్లాడుతూ .. ఐటీసీ చుట్టుపక్కల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిసు ్తన్నామని, శిక్షణ అనంతరం గ్రామస్థాయిలలో తయారు చేసిన ప్రణాళికలను, లక్ష్యాలను సాధించడానికి తమ వంతు కృషి చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఎల్‌పీవో పవన్, బూర్గంపహాడ్ ఎంపీవో సునీల్‌శర్మ, అశ్వాపురం ఎంపీవో శ్రీనివాసరావు, ఐటీసీ ఎమ్మెస్కె ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, వాష్ పీవో విజయ్, బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శులు,వాష్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పెరిక కుల ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
నగరంలో ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ప్రకాష్ నగర్ బ్రిడ్జి దగ్గర కాళ రామారావు మామిడి తోటలో జరిగే ఖమ్మం జిల్లా పెరకకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారని ఖమ్మం జిల్లా అధ్యక్షులు గజ్జవెల్లి సత్యనారాయణ తెలిపారు.

ఈ సమ్మేళనకు ముఖ్యఅతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెరక కుల బిడ్డ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయలి శంకర్, రాష్ట్ర సంఘ అధ్యక్షులు మద్దా లింగయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామ్, మాజీ ఎమ్మెల్యే భద్రయ్య, గటిక విజయకుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పెరిక సంఘం నాయకులు తదితరులు పాల్గొంటారని అన్నారు. కావున ఖమ్మం జిల్లాలోని వివిధ గ్రామాల కుల బంధువులు, నగరంలోని కుల బంధువులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయగలరని కోరారు.

ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సోమిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు గజ్జల వెంకన్న, కార్యదర్శి మలల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త

## జడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
ఇబ్రహీంపట్నం జడ్పిటిసి సభ్యురాలు కంఠం భారతి మామ డబ్బా మాజీ సర్పంచ్ కంఠం రమేష్ తండ్రి చిన్న గంగారాం ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావులు శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లూరి మహేంధర్‌రెడ్డి, జెట్టి లింగం, డబ్బ మాజీ ఉపసర్పంచ్ భూసరాజేశ్వర్, నాయకులు జానశంకర్, ఎలాల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై భద్రత మనందరి బాధ్యత

-ఎస్సై ఉమాసాగర్




**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**
జగిత్యాల ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం వేములకుర్తి గ్రామంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞను గ్రామస్థులతో రోడ్డుపై ఉపయోగించే బైక్ రైడర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ రహదారి భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేస్తూ రోడ్డుపై డ్రైవింగ్ చేసే ముందు భద్రత చర్యలు పాటించాలని సూచించారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సొంత భద్రతతో పాటు రోడ్డుపై ఉన్న తోటి ప్రయాణీకులు అందరికి కూడా భరోసా ఇస్తూ ప్రయాణించాలన్నారు. ఇతరులకు కూడా రోడ్డు భద్రత పట్ల అవగాహనకల్పించేలా కృషి చేస్తామని వివరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల గాయపడ్డ వ్యక్తులకు సాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటూ స్వచ్ఛమైన ఆరోగ్యమైన, సురక్షితమైన రహదారి సంస్కృతి అభివృద్ధికి నిరంతరం సహకరిస్తామని ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.

## పాలకుర్తి ఎంపిపి అవిశ్వాసంపై స్టే

**పాలకుర్తి, ప్రభాతవార్త.**
పాలకుర్తి మండల పరిషత్ అధ్యక్షురాలు వ్యాళ్ల అనసూయ రాంరెడ్డిపై ఇచ్చిన అవిశ్వాసాన్ని హైకోర్టు నిలుపు దల చేసింది. గత నెల 10వ తారీఖున జయ్యారంకు చెందిన ఎంపిటిసి గంగాధర రమేష్, మరొకొంత మంది పెద్దపల్లి ఆర్డీఓను కలిసి అవిశ్వాసం తెలుపుతూ దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో అనసూయ రాంరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మొత్తం 11 మంది ఎంపిటిసిలకు గాను కేవలం 5గురు మాత్రమే సంతకాలు చేసి ఆర్డీఓకు ఫిర్యాదు చేశారని, ఇది నిబంధనలకు విరుద్ధంగా ఉందని, ఆమె తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం హైకోర్టు అవిశ్వాసాన్ని తాత్కలికంగా నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

## మీసేవా సంఘం మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి శ్రీనివాస్

**పెద్దపల్లి, ప్రభాతవార్త :** మీ సేవా సంఘం మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. జిల్లా అధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం జరిగిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వెప్పాల మహేందర్, సహాయ కార్యదర్శిగా బంక భూమేష్, ఉపాధ్యక్షులుగా కుంకుమల్ల సత్యనారాయణ, కోశాధికారిగా కనపర్తి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా సొల్లూరి రాజేందర్, కన్నం తిరుపతి, అబ్దుల్ ఖదీర్, గట్టు నరేందర్, గుడికందుల సురేష్ నియమితులయ్యారు.

# మున్సిపల్ అవిశ్వాసంతో.. కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

**- అవి వారి అంతర్గత విభేదాలు... కాంగ్రెస్ పిసిసి సభ్యుడు కృష్ణారెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ అవిశ్వాస తీర్మాణాలు.. జిల్లా అధికారులకు ఫిర్యాదులతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, వారి పాలకవర్గంలోని కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావులపై ఉన్న అసంతృప్తి విభేదాల వల్ల చోటు చేసుకున్న పరిణామాలని, తమ పార్టీకి ఎలాంటి సంబంధంలేదని కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి శనివారం జమ్మికుంటలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత సంవత్సర కాలంగా మున్సిపాలిటీలో వారి వారి మధ్యన ఉన్న మనస్పర్థలు పంపకాల గొడవలలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు వారు ఎదురుతిరిగారు తప్ప.. కాం గ్రెస్‌కు సంబంధంలేదన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున ముగ్గురు కౌన్సిలర్లు గెలుపొందగా, ఇద్దరు కౌన్సిలర్లను బిఆర్ఎస్‌లో కలుపుకున్నారని, మాకు ఒక కాంగ్రెస్ కౌన్సిలర్ ఉండగా, రెండు నెలల క్రితం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. మున్సిపాలిటీలో జరుగుతున్న పరిణామాలను ఎదురించిన కౌన్సిలర్లు అవిశ్వాసానికి ఒడిగట్టారని, వారు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల సహాకారాన్ని అభ్యర్థించారన్నారు. కాంగ్రెస్ పార్టీకి పాలకమండలిని కూల్చివేయడం, సభ్యులను ప్రలోభాలకు గురిచేసి లాక్కోవడం వంటి సంస్కృతి తమ పార్టీకి లేదని పత్తి కృష్ణారెడ్డి స్పష్టం చేసారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీపై వంద రోజులైన గడవకముందే.. పార్టీపై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తూ, రానున్న ఆరుమాసాలలో సినిమా చూపిస్తామంటూ దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని, మాట తీరు, వారి దోరణి మారకపోతే రెండున్నర గంటల సినిమా మాత్రమే చూపించము.. "చక్రవాకం" సిరియల్ కథను 5సంవత్సరాల పాటు చూపిస్తామని పిసిసి సభ్యుడు కృష్ణారెడ్డి తేల్చిచెప్పారు. ఎన్నికల ముందు నా గుండె అలిసిపోయింది.. మీరు ఓట్లేస్తేనే నాకు రాజకీయ భవిషత్తు ఉంటుందని ఆయన దీగజారిన మాటలు మాట్లాడడం రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. మున్సిపల్‌లో 16మంది కౌన్సిలర్లు తిరుగుబాటు అభ్యర్థివైపు, 14మంది కౌన్సిలర్లు ప్రస్తుత మున్సిపల్ చైర్మన్‌వైపు ఉన్నప్పుడు అవిశ్వాసానికి హాజరుకాకుండా 14మంది సభ్యులు ఉన్న వర్గం ఊరిడిచిపెట్టి మీరు ఎందుకు బయటకు రాజకీయ క్యాంపులకు వెళ్లారని, వెళ్లిన సమయానికి మున్సిపల్ కార్యాలయానికి రాలేకపోయారని.. కృష్ణారెడ్డి కౌశిక్‌రెడ్డిని, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావును సూటిగా ప్రజలకు సమాదానం చూపించారు. ఏవిధంగా మున్సిపాలిటీలో విజయం సాధించిందో.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మున్సిపల్‌చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు పట్టణ ప్రజలకు తెలియజేయాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. 14మంది సభ్యులున్న వర్గం విజయం సాధించామంటూ.. బాణసంచా పేల్చడం.. స్వీట్లు పంచడం ఎదుటి రాజకీయ పార్టీలపై బురద చల్లడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గ్రూప్ రాజకీయలు మానుకోని, జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధిపై దృష్టి సారించాలని కృష్ణారెడ్డి హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సంకరి రమేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలి రామరావు, వీణవంక మండల అధ్యక్షుడు సాహెబుహుస్సేన్, సురి, సలీం, శ్రీను, రవి, సజ్జు, అనిల్, పర్వేజ్, సన్నిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

## గాంధీచౌక్‌లో అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపకుండా నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేసిన మున్సిపల్ కమీషనర్




**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలో రద్దీగా ఉండే వ్యాపార ప్రాంతమైన గాంధీచౌక్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గోడకు ఆనుకుని ఇష్టారీతిలో వాహనాలు పార్కింగ్ చేయటంతో ప్రమాదాలకు నిలయంగా మారుతుందని పేర్కొంటు ' వార్త ' దినపత్రికలో వార్త కథనం ప్రచురితం కావటంతో స్పందించిన మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి స్పందించి శనివారం వాహనాలు నిలిపే ప్రాంతంలో నోపారి ్కంగ్ బోర్డును ఏర్పాటు చేశారు. పట్టణంలో రద్దీగా ఉండే గాంధీచౌక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గోడకు ఆనుకుని ఆటో ట్రాలీలు, కార్లు, ఇతర వాహనాలు పార్కింగ్ చేయటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల నుండి పలు ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి తమ సిబ్బంది ద్వార గాంధీచౌక్ ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటూ అక్కడ నోపార్కింగ్ బోర్డును ఏరా ్పటు చేశామని కమీషనర్ తెలిపారు. అదేవిధంగా ఎమ్మెలే ్య క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రిగా శ్రీధర్‌బాబు ఉంటుండటంతో భధ్రత విషయంలో కూడ క్యాంపు కార్యాలయం చుట్టు రక్షణ ఉండాల్సి ఉంటుందని అందుచేత ఇక్కడ ఎవరైన ఆటోట్రాలీలు, ఇతర వాహనాలు పార్కింగ్ చేస్తే మున్సిపల్ చట్టం ప్రకారం జరిమాన విధించాల్సి ఉంటుందని వాహనాల యజమానులు సహాకరించాలని ఆయన కోరారు. కాగా గాంధీచౌక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గోడకు ఆనుకుని గూడ్స్ ట్రాలీలు నిలుపకుండా చర్యలు తీసుకున్న మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు తమ ప్రభుత్వ కట్టుబడి ఉంది

**- మున్నూరు కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, ప్రభాతవార్త:** మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరు కాపు వివిధ సంఘాల నేతలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం నేతలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల్లో మున్నూరు కాపు కులానికి న్యాయం చేయాలని, తమ కులంలో ఎక్కువ శాతం కుటుంబాలు వ్యవసాయంపైనే జీవనం సాగిస్తున్నారని మంత్రికి తెలిపారు. ఇప్పుడిప్పుడే తమ కులంలో అక్షరాస్యత పెరుగుతుందని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఫెడరేషన్ ఏర్పాటు చేస్తే తమ సంఘాలకు కొంత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకే కార్పొరేషన్ ఏర్పాటుపై మేనిఫెస్టోలో చేర్చారని తెలిపారు. మున్నూరు కాపు జనాభా రాష్ట్రంలో 50లక్షలకు పైగా ఉందని అన్నారు. వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కార్పొరేషన్‌కై ప్రభుత ్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇప్పటికే పలు మార్లు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. గత ప్రభుత్వాలు మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయలేకపోయాయని, తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో బిసి సంక్షేమంపై జరిగే సమావేశంలో మున్నూరు కాపు కార్పొరేషన్‌పై సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. సమావేశంలో బిసి వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, మున్నూరు కాపుకు చెందిన వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఇంటర్ మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**ఇంటర్ విద్యా జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణకు వినతి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల మూల్యాంకన కేంద్రంను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆద్వర్యంలో శనివారం ఇంటర్ విద్యా జిల్లా నోడల్ అధికారి బొప్పరాతి నారాయణకు వినతిపత్రం సమర్పించారు.ప్రస్తుతం కరీంనగర్‌లో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ నిర్వహించబడుతున్నదని జగిత్యాల జిల్లా పరిధిలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాటు,ప్రైవేట్ జూనియర్ కళాశాలలు,మోడల్ స్కూల్ అధ్యాపకులు కరీంనగర్‌కు రాకపోకలు సాగించేందుకు కోసం వ్యయ,ప్రయాసలను ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలతో పాటు,ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌ఏర్పాటు చేయడానికి అవసరమైన వసతులు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.2023 ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్,వార్షిక పరీక్షలు,సప్లమెంటరీ పరీక్షల్లో విధులు నిర్వహించిన పలువురు అధ్యాపకులకు పెండింగ్లో ఉన్న పారితోషికాలను చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, మహిళా కార్యదర్శి ఎం.శ్రీలత,అధ్యాపకులు మాజీద్, సాజిద్, సుమేరా, శిల్ప పాల్గొన్నారు.

# జాతర నిర్వహణలో భాగంగా ఏర్పాట్ల బాధ్యతలు సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు చేపట్టాలి

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం చేయాల్సిన ఏర్పాట్ల బాధ్యతలు సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలు చేపట్టాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు, విహెచ్‌పి, భజరంగ్ దళ్ తదితర సంస్థల ప్రతినిధులతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిన సామాజిక బాధ్యత సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలపై ఉన్నందున ఇతర విభాగాలపై ఆర్థిక భారం పడకుండా జాతర ఏర్పాట్ల ఖర్చులను వారే భరించి, పనులను చేపట్టాల్సి ఉందని అన్నారు. గోలివాడ జాతర నిర్వహణలో ఎన్టీపీసీ, గోదావరిఖని జాతర నిర్వహణలో సింగరేణి సంస్థ ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థతోపాటు ఇతర అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు తమ వంతు సహకారం అందిస్తాయని అన్నారు. తమ బొగ్గు ఉత్పత్తిపై దుష్ప్రభావం పడకుండా గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద 1992 నుంచి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను సింగరేణి సంస్థ ప్రారంభించిందని, ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ రెండేళ్ల కోమారు ఇక్కడ జాతర నిర్వహించుకుంటున్నామని అన్నారు. జాతరకు విచ్చేసిన భక్తులకు గతంలో అనేక సౌకర్యాలు కలిగాయని, ఈ దఫా అలాంటివి పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని అన్నారు. జాతరకు సంబంధించి తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా శ్వాత ప్రతిపాదికన పనులు చేపట్టాలని అన్నారు. సోమవారం ఉదయం 10గంటలకు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర గ్రౌండ్‌ను సందర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్శనలో అన్ని విభాగాల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, తహశీల్దార్ కుమారస్వామి, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు సింగరేణి, ఎన్టీపీసీ, రామగుండం నగర పాలక సంస్థ అధికారులు, వివిధ శాఖల అధికారులు, విహెచ్‌పి ప్రతినిధులు తదితరులున్నారు.



# సిబిఎస్ఈ నేషనల్ గణిత ఛాలెంజ్ పోటీలలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరి ఎడ్యుకేషన్(సిబిఎస్ఈ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్యభట్ట గణిత ఛాలెంజ్ పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు సంబంధించిన ముగ్గురు విద్యార్థులు 100 మంది అత్యంత ప్రతిభ కకనబరిన విద్యార్థులల్లో స్థానం సంపాదించారని పాఠశాల ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సమస్యా పరిష్కారాలు, తార్మిక అంశాలు, మేధాశక్తిని, సమయపాలన, ఖచ్చితత్వం తదితర అంశాలని విద్యార్థుల్లో పరిక్షించడాన్ని (సిబిఎస్ఈ) వారు గణిత చాలెంజ్ పరిక్షను ప్రతి సంవత్సరం లెవల్ 1, లెవల్ 2లుగా నిర్వహిస్తారు. ఈ పోటీ పరీక్షలో భారతదేశ వ్యాప్తంగా 5,50,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి రీజియన్‌లో 100 మది విద్యార్థులను ఎంపిక చేయగా అందులో కరీంనగర్ జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు స్థానం సాధించగా అందులో మగ్గురు పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు సిహెచ్.లక్ష్మీహాసని, జి.హర్షికాంత్, బి.విశాల్‌రెడ్డిలు స్థానం సాధించినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. ఈ ఎంపికై విద్యార్థులను పాఠశాల చైర్మణ్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేక అభినందనలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనుకర్ రావు, రశ్మిత, ప్రసూన, వినోదరావు, వియుఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, గైడ్‌టీచర్ ఈ.సంపత్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** జనవరి 28 నుండి 31 తేదీలలో జాతీయ స్థాయి పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వర్యంలో కడప జిల్లాలోని రాయపూర్‌లో జరగనున్న 67 జాతీయ స్థాయి కబడ్డీ అండర్ 14 బాలికల విభాగంలో స్థానిక పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి అరై కృతికశ్రీ ఎంపికైనట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల జనగాం జిల్లా పాఠశాలల క్రీడా సమైఖ్య వారి ఆధ్వరనంయలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్ పోటీలలో అరై కృతికశ్రీ అండర్ 14 బాలికల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి అత్యున్నత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అరై కృతికశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన అరై కృతికశ్రీని పారమిత పాఠశాలల డైరెక్టర్లు వినోద్ రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ,



ప్రశాంత్, సమన్వయకర్తలు, వ్యాయామ ఉపాధ్యాయులు వేణు, అర్జున్, శ్రీను నాయక్, ఉపాధ్యాయులు అభినందించారు.

## లెనిన్ స్ఫూర్తితో శ్రామిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ప్రపంచ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికిన విప్లవ ఉద్యమాల కాంతి శిఖరం విఐ లెనిన్ స్ఫూర్తితో శ్రామికులు, కర్షకులు, కార్మికులు ఐక్య ఉద్యమ, పోరాటాలకు



సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ముకుంద లాల్ మిశ్రాభవన్‌లో శనివారం గిట్ల ముకుంద రెడ్డి అధ్యక్షతన వర్తమాన పరిస్థితులు, లెని నిజం ప్రాధాన్యత అంశాంపై నిర్వహించిన సెమినార్‌కు వాసుదేవ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గుడి కందుల సత్యం, జి.బీమాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రాజేశం, డి.నరేష్, జిల్లా నాయకులు తిప్పారపు సురేష్, కోనేటి నాగమణి, గజ్జల శ్రీకాంత్, పుల్లెల మల్లయ్య, కాల్వ సురేష్, యాదగిరి, కొంపెల్లి సాగర్, కె.అరవింద్, కనకరాజు, విపిన్ కుమార్, చందు, రోమిత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ సరఫరా సమయంలో అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దు

**- అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కస్టమర్లకు ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసే సమయంలో ఎటువంటి అదనపు డెలివరీ ఛార్జీలు వసూలు చేయకుండా డీలర్లు జాగ్రత్త వహించాలని అదనపు కలెక్టర్



శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని ఎల్‌పిజి డీలర్లతో సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్‌పిజి డీలర్లు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసినప్పుడువినియోగదారుల దగ్గర నుంచి డెలివరీ బాయ్స్ అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, డెలివరీ బాయ్స్ అదనపు డెలివరీ ఛార్జీలు వసూలు చేసిన సంఘటన ఏమైనా ఉంటే వెంటనే సదరు డెలివరీ బాయ్స్‌ను ఉద్యోగం నుంచి తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# నకిలీ వీసాలతో ఏజెంట్ మోసం

**- ఏజెంట్ ఇంటి ముందు బాధితుల అందోళన - సుమారు 60మందికి కుచ్చుటోపి**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఏలేటి రమేష్ అనే వ్యక్తి దుబాయిలో ఉపాధి చూపిస్తానని చెప్పి యువకుల వద్ద డబ్బులు వసూలు చేసి నకిలీ వీసాలతో మోసం చేశాడని నిజామాబాద్, అదిలాబాద్, నిర్మల్‌జిల్లాలకు చెందిన సుమారు 60మంది బాధితులు, కుటుంబ సభ్యులు మెట్‌పల్లిలోని గల్ఫ్ ఏజెంట్ రమేష్ ఇంటి ముందు శనివారం ఆందోళనకు దిగారు. వివరాళ్ళోకి వెళితే...బాధితుల



కథనం మేరకు గల్ఫ్ దేశమైన దుబాయ్‌లో ఫ్రీ వీసాలు ఇప్పిస్తానని, తక్కువ మొత్తంలో డబ్బులు చెల్లిస్తే దుబాయ్ వెళ్ళాక....అట్టి డబ్బులు కంపెనీ వారు తిరిగి చెల్లిస్తారాని మోసపూరిత మాటలు చెప్పి ఒక్కొక్కరి



వద్ద సుమారు రూ.25 వేల నుండి రూ.50వేల వరకు వసూలు చేశారాని 62 మంది బాధితులు ఆరోపించారు. ఇందులో సుమారు 25 మందికి నకిలీ వీసాలు ఇవ్వగా...ఇద్దరు వ్యక్తులు దుబాయ్ వెళ్ళగా అవి నకీలి విసాలు అని తెలుసుకోగా...వీరికి అక్కడి మిత్రులు డబ్బులు ఇవ్వగా స్వదేశానికి చేరుకున్నారు. మిగతా యువకులు హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుండి వాపస్ వచ్చామని తెలిపారు. ఏజెంట్ ఇంటి ముందు అందోళన చేసిన ఫలితం లేకపోవడంతో...సదరు యువకులు, కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సదరు నకిలీ వీసాలు ఇచ్చిన ఏజెంట్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.




## సీసీ కెమెరా పనిచేయడం లేదు, బాగుచెయ్యండి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వైపుకు వెళ్ళు ప్రధాన రహదారి అయిన ఐకేపీ సెర్ఫ్ ఆఫీస్ ముందు గల చౌరస్తాలో ఉన్న సీసీ కెమెరా పనిచేయడం లేదని శనివారం రోజున స్థానికులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదంలో ప్రత్యక్ష సాక్షులను గుర్తించటానికి, అనుమానాస్పద వ్యక్తులను, అపరిచిత వ్యక్తులను, దొంగతనాలు చేసి పారిపోయే క్రమంలో గుర్తించటానికి వీలుగా ఉండే ఇట్టి సీసీ కెమెరాలు పనిచేయక పోతే బిగించి లాభం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ వీధి గుండా



రేకొండ గ్రామానికి కూడా వెళ్ళే రహదారి కూడా ఇదే కావడం ఎక్కువగా ఉపయోగపడే ఈ కూడలిలో గల సీసీ కెమెరాను వెంటనే మరామ్మత్తు చేసి పనిచేసే విధంగా చేయాలని చిగురుమామిడి గ్రామస్థులు కోరుతున్నారు.

## యథేచ్ఛగా డ్రైనేజీ వాటర్, మంచి నీరు కలిసిపోతున్న వేళ



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** మంచి నీరు, డ్రైనేజీల్లో ఉండే నీరు కలిసి గృహావసరాలకు ఉపయోగించే విధంగా గ్రామపంచాయితీ అందించే రక్షిత మంచినీటి పథకం పైపుల ద్వారా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రజలకు యథేచ్ఛగా సరఫరా చేస్తున్న దృశ్యం శనివారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇట్టి విషయంపై స్థానికులను ప్రభాతవార్త ప్రశ్నించగా దాదాపు చాలా రోజుల నుండి ఇలా మంచి నీరు సరఫరా చేసే గేట్‌వాల్, డ్రైనేజీ కాలువ రెండు పక్క పక్కనే ఉండటం, గేట్ వాల్ నిత్యం లీకు కావడం దీన్ని ఎవరు కూడా పట్టించుకోక పోవడం, తప్పనిసరి పిరిస్థితుల్లో ఇదే నీటిని రోజు వారి నిత్యవసరాలకు వాడుతున్నామని స్థానికులు అంటున్నారు. ఇట్టి సమస్యపై గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బంది వెంటనే దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## గ్రామపంచాయితీ మంచినీటి బోరు కుల సంఘానికి బిగించారు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** తమ వీధిలో మంచినీటికి ఇబ్బంది కలిగినప్పుడు చేతి పంపు అయిన బోరింగ్ ద్వారా నీటిని ఉపయోగించుకునే వాళ్ళమని, కొద్ది రోజుల తరువాత మాకెవక్వరికి తెలియకుండానే సదరు బోరింగ్ నుండి చేతి పంపు సామాగ్రి తీసివేసి పక్కనే ఉన్న ఓ కుల సంఘ వాళ్ళు దానికి కరెంట్ మోటారు బిగించుకుని యథేచ్ఛగా గత కొన్ని సంవత్సరాల నుండి నీటిని వాడుకుంటున్నారని సంబంధిత వీధిలోని మహిళలు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై సదరు గ్రామపంచాయితీ అధికారులను ప్రభాతవార్త వివరణ కోరగా తమ దృష్టికి ఈ సమస్య ఇప్పటి వరకు రాలేదని, త్వరలోనే ఇదే వీధిలోని వాళ్ళు నీటిని ఉపయోగించే విధంగా మంచినీటి బోరును సిద్ధం చేస్తామని అన్నారు. ప్రతి సమస్య స్థానికులు తమ దృష్టికి తీసుకు రావాలని సదరు అధికారి కోరడం కొసమెరుపు.



# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ పివి జిల్లా సదస్సును జయప్రదం చేయండి..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ ప్రాంతాన్ని పివిజిల్లాగా మార్చాలని, గత 13సంవత్సరాలుగా జరుగుతున్న ప్రజాస్వామ్య పోరాటం కొనసాగుతూనే ఉంది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ పాత తాలూకా ప్రాంతాన్ని 16మండలాల పరిధిలో స్వర్గీయ భారత ప్రధాని పివి నర్సింహరావు పేరున హుజురాబాద్ జిల్లా ఏర్పాటుచేయాలని ఈ రోజు ఆదివారం 28వ తేది హుజురాబాద్ జెఏసి ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సదస్సును జయప్రదం చేయాలని జెఏసి కన్వీనర్ బీమోజు

**సదానందం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.**

హుజురాబాద్‌లోని సిటి సెంట్రల్ హాల్‌లో జరిగే ఈ జిల్లా సాధన సదస్సుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కొదండరాం ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ అంబేద్కర్ చౌక్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వ్యాపార వర్గాలు, మేధావులు, పూలే అంబేద్కర్ వాదులు, కవులు, కళాకారులు, మహిళలు, విధ్యార్థినీ, విధ్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సదానందం విజ్ఞప్తి చేసారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పొడిశెట్టి వెంకట్రాజం, ఈదులగంటి రవీందర్‌రెడ్డి, పి లింగారెడ్డి, వేల్పుల రత్నం, ఆలేటి రవీందర్, విష్ణుదాస్ గోపాల్‌రావు, శేఖర్, జగన్నాదం, జనార్దన్‌రెడ్డి, జయవర్ధన్, రమేష్, ప్రభాకర్, శివరతన్‌సింగ్, అయిలయ్య, లింగయ్య, కుమారస్వామి, కుమార్‌గౌడ్, సమ్మయ్య, అచ్యుత్, కొమురయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హుజూరాబాద్‌లో శివలింగంపై నాగుపాము హల్‌చల్



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో ఉన్న శివలింగంపై నాగుపాము శనివారం ఉదయం 9గంటల ప్రాంతంలో హల్‌చల్ చేసింది. ఆ పాము ఎక్కడ నుండి వచ్చిందో.. ఎవరికి తెలియదు కానీ, ఆలయంలోని శివాలింగంపై చేరుకుని, పడగ విప్పి.. అరగంట పాటు లింగంపై ఆటలు ఆడింది. అప్పటికి గుడిలో ఉన్న భక్తులు శివాలింగంపై ఉన్న నాగుపామును చూసి. మొదట భయందోళనకు గురైయ్యారు. భయం నుండి తేరుకున్న భక్తులు శివలింగంపై పడగ విప్పి నాట్యం చేస్తున్న నాగుపామును చూసి చేతులెత్తి మొక్కుకుని పూజలు చేసారు. ఆ తర్వాత నాగుపాము బయటకు వెళ్లిపోవడంతో భక్తులు ఓం నమ: శివాయ అంటూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటన హుజురాబాద్ పట్టణంలో దావాణంలా వ్యాపించింది.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి..

జడ్‌పిటిసి శ్యాం

జమ్మికుంట, ప్రభాత వార్త:

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం సందర్శించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన సూచించారు. మెనూ పాటిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సిలబస్ సక్రమంగా జరుగుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గదులను శుభ్రంగా ఉంచుకోవాలని వారికి సూచించారు. పరిసరాల ప్రాంతాలను పరిశీలించి వాటిని శుభ్రంగా ఉంచుకోని ఆహ్లాదకరంగా వాతావరణం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మీ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, క్లస్టర్ అధికారి సురేష్, తిరుపతి, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తరజువ్వ చిత్రం విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి..



జమ్మికుంట, ప్రభాత వార్త:

పిల్లలకు విద్యను బోధించే పద్ధతులలో మార్పులు అనివార్యమని తెలియజేస్తూ విద్యార్థులకు ఎగిసే తారాజువ్వలు చిత్రాన్ని జమ్మికుంట ట్రస్మా అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు విద్యార్థులకు చూపిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏగిసే తారాజువ్వలు కత్తి మహేష్ దర్శకత్వం వహించిన చిత్రాన్ని శనివారం జమ్మికుంట పట్టణంలో స్థానిక మురళి థియేటర్ లో ఉదయం 9.30 లకు ప్రదర్శించగా జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల, వోక్స్‌పప్ పాఠశాల, శిశు మందిర్ పాఠశాల, గౌతమి పాఠశాలలకు చెందిన సుమారు 700 మంది విద్యార్థులను పాఠశాల యజమాన్యాలు చిత్రాన్ని విద్యార్థులకు చూపించామని అన్నారు. ఈ చిత్రాన్ని జిల్లా విధ్యాధికారి జిల్లా పోలీస్ కమీషనర్ విద్యార్థులకు చిత్రాన్ని చూపించాలని సూచించినట్లు తెలిపారు. ఈ చిత్రం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో ఉపాధ్యాయులతో ఏ విధంగా నడుచుకోవాలో తమ జీవితాన్ని ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉందని జమ్మికుంట పట్టణంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు మూడు రోజుల పాటు ఉదయం చూపిస్తున్నామని అన్నారు.

## కాకతీయ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు





జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కళాశాలలో నేర్పిన క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పెరుగుతున్న పోటీ ప్రపంచంలో సమయం వృధా చేయకుండా విద్యార్థులు అధ్యాపకులు చెప్పినవి శ్రద్ధగా విని ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకువచ్చి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. దేశంలో మహిళలకే ఉన్నతాధికారం ఉందని దేశానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, తెలంగాణ రాష్ట్రంలో గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్, అలాగే కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మహిళలే అని, వారిని స్ఫూర్తిగా తీసుకుని అలాంటి అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలని అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. జమ్మికుంట మండల టాపర్‌గా నిలిచిన కోమల అనే విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి వారిని ప్రోత్సహించి అభినందించారు. అనంతరం వివిధ పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అధ్యాపకులను, విద్యార్థులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవి బాబు, అవిర్నేని శ్రీనివాస్ రావు, అధ్యాపకులు దేవేందర్ రావు, మనీషా, శ్రావణి, మౌనిక, వంశీ, శ్రీనివాస్, రమేష్, దేవేందర్, సాయి, కృష్ణాసాయి, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయా ఉపాధ్యాయ బాధ్యతలను నిర్వహించగా ప్రాథమికోన్నత హైస్కూల్ ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి ఉత్సహం కనబరిచారు. పాఠశాల హెడ్ మాస్టర్ గా మొదెం సాయి చందన్ అన్ని క్లాసులు తిరుగుతూ ఉపాధ్యాయులు పాఠాలను ఎలా బోదిస్తున్నారో పర్యవేక్షించారు. అనంతరం హెడ్ మాస్టర్ సాయి చందన్ ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయుల బృందం పర్యవేక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాథమికోన్నత, హైస్కూల్ తరగతులకు బోధించిన



విద్యార్థులకు సబ్జెక్ట్ ల వారీగా బహుమతులు అందజేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలలో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ మల్లయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం..

వీణవంక, ప్రభాత వార్త:



హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల మృతి చెందగా దీంతో అతని కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మ్యాక వీరయ్య శనివారం ఆ కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. అంతేకాకుండా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఇటీవల బాధిత కుటుంబాన్ని పరామర్శించి పిల్లల చదువు బాధ్యత నేను తీసుకుంటానని భరోసా కల్పించారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ..

కమలాపూర్, ప్రభాత వార్త: మహిళలు మహిళా ఆర్థికంగా ఎదిగినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని గూడూరు గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య అన్నారు. శనివారం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ఎన్ఏసి ఉపాధి సంస్థ ఏడి అశోక్ కుమార్, సంపత్, టైలరింగ్ ఇన్స్ట్రక్టర్ రాజకుమారి ఆధ్వర్యంలో సంస్థ పంపిణీ చేసినటువంటి కుట్టు మిషన్లను గ్రామంలోని 28 మంది మహిళలకు ముఖ్య అతిధిగా వచ్చినటువంటి సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యదర్శి వినీల్ రెడ్డి మాట్లాడుతూ ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ఎన్ఏసి ఆర్గనైజేషన్ కృషి చేయడం పట్ల వారు అభినందనీయమని అన్నారు. 28 మంది మహిళలకు ఇన్స్ట్రక్టర్ రాజకుమారి 76 రోజులు శిక్షణ ఇచ్చారని, ఆ 28 మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేశామని అన్నారు. దీంతో ఆర్థిక స్వావలంభన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యదర్శి వినీల్ రెడ్డి, ఎన్ఏసి సంస్థ ఏడి అశోక్ కుమార్, సంపత్, టైలరింగ్ ఇన్స్ట్రక్టర్ రాజకుమారి, 28 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో చెకుముకి టాలెంట్ టెస్ట్



చందుర్తి, ప్రభాతవార్త.
జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో చందుర్తి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను శనివారం చందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. మండలంలో పది పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి 8వ తరగతి నుంచి ఒకరు, తొమ్మిదవ తరగతి నుంచి ఒకరు, 10 తరగతి నుంచి ఒకరు మొత్తం ముగ్గురు చొప్పున టీంగా పాల్గొన్నారు. ఈ టెస్ట్‌లో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ మూడపల్లి విద్యార్థులు మనిచరణ్ పదవ తరగతి, వైశాలి 9వ తరగతి, సకీనా 8వ తరగతి ప్రతిభ కనబరిచారు. వీరికి ప్రశంసా పత్రాలను, మెమొంటోలను అందజేశారు. వీరిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ చందుర్తి ప్రధానోపాధ్యాయులు, నోడల్ ఆఫీసర్ వినయ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు విక్రతి లక్ష్మీనారాయణ, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పారం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తా

– రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
– 20లక్షల నిధులతో కల్వర్ట్, ఓపెన్ డ్రైన్ పనుల ప్రారంభం



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్ల అభివృద్ధికి కృషి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ గంగానగర్‌లో 20లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కల్వర్టులు, ఓపెన్ డ్రైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కార్పొరేషన్ పరిధిలో చాలా డివిజన్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. ప్రణాళికతో కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులు చేపడుతూ నియోజక వర్గాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తామని అన్నారు. ప్రజల సహకారంతో నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా పాలన తీసుకు వస్తామని తెలిపారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు వచ్చిన నేరుగా ప్రజలు నా దృష్టికి తీసుకు వస్తే సమస్యల పరిష్కారానికి పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేషన్ ఎఈ, డిఈలతోపాటు అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దర్గాలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.
తాజొద్దీన్ బాబా జన్మదినం సందర్భంగా స్థానిక సప్తగిరి కాలనీలోని దర్గాలో చాదర్ కప్పి, జెండాను ఎత్తిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ప్రత్యేక పూజలు చేశారు. బాబా ఆశీర్వాదంతో రామగుండం నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి బాబా జన్మదిన వేడుకలను నిర్వహించారు.



# మాఘ అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలను కల్పిస్తాం

– రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్



వేములవాడ, ప్రభాతవార్త.
కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఫిబ్రవరి 9న జరిగే మాఘ అమావాస్య జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతి సౌకర్యాలను కల్పిస్తామని శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. శనివారం ఆలయ ధర్మకర్తల మండలి సమావేశ మందిరంలో జడ్పీ చైర్ పర్సన్ అరుణా రాఘవ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు తగిన బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రయ్య గౌడ్, ఆర్‌డిఓ మధుసూదన్, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సర్పంచ్ కొక్కుల భారత నర్సయ్య, ఎంపిడిఓ రామకృష్ణ, ఎస్ఐ ఆంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ఇన్‌ఛార్జి నరేందర్, ఉప సర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, అర్చకులు తీరున హరికృష్ణ, లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ దేవయ్య, కమలాకర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని విజయవంతం చేయండి

బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వర్షకృష్ణ హరి



ఎల్లారెడ్డి పేట, ప్రభాతవార్త.
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యులు కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎల్లారెడ్డిపేట మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సెస్ డైరెక్టర్ వర్షకృష్ణ హరి పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, అందుకోసం సన్నాహక సమావేశంలో తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణ రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కదిరే భాస్కర్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ అందె సుభాష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య సీత్యానాయక్, ఎంపిటిసి సభ్యురాలు ఎలగందుల అనసూయ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి కిషన్, రాజు నాయక్, సోషల్ మీడియా ప్రతినిధి గన్నమనేని సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన ఆటో డ్రైవర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం 1వ డివిజన్ టెంపుల్ రోడ్డు ముందు నివసించే ఆటో డ్రైవర్ శెట్టి గణేష్ ట్రైన్ ప్రయాణంలో గాయపడ్డాడు. ఈమేరకు శనివారం ఆయనను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

– కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రెడ్డి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త
తంగళ్ళపల్లి మండలం చింతల్ ఠాన గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి యువకులకు క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడలు శరీర దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అనంతరం క్రీడాకారులను శ్రీనివాస్ రెడ్డి ఉత్తేజ పరుస్తూ కొద్ది సేపు వారితో క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత మందాటి తిరుపతి యాదవ్, చరణ్ యాదవ్, నాయకులు తదితరులున్నారు.

# బోర్‌వెల్‌కు భూమి పూజ చేసిన సర్పంచ్ నక్క రేవతి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:
తంగళ్ళపల్లి మండలం పాపయ్యపల్లె గ్రామంలో శ్మశాన వాటికకు మండల పరిషత్ నిధుల నుండి బోర్ వెల్ మంజూరు కాగా, సర్పంచ్ నక్క రేవతి బోర్‌వెల్‌కు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శ్మశాన వాటికకు బోర్‌ను కేటాయించిన ఎంపిటిసికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గాప్రసాద్, నక్క తిరుపతి, పంచాయతీ కార్యదర్శి వాణి, వేల్పుల మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్గల్ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక



చందుర్తి, ప్రభాతవార్త.
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుంటి గంగాధర్, ఉపాధ్యక్షులుగా కుసుంబ కిష్టస్వామి, మాదాసు స్వామి, ప్రధాన కార్యదర్శిగా లాండే ప్రసాద్, ప్రచారకర్తలుగా మాదాసు స్వామి, లకోట స్వదీష్, క్యాషియర్లుగా లింగంపల్లి తిరుపతి, మొకిలే విజయేందర్, గౌరవ అధ్యక్షులుగా బోరగాయ కమలాకర్, లింగంపల్లి సత్తయ్య, కార్యవర్గ సభ్యులతోపాటు సోషల్ మీడియా సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందని అన్నారు. వచ్చే మహాశివరాత్రికి భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన ఆలయ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

# యాదవులకి న్యాయం చేస్తా

### ప్రజా ప్రభుత్వంలో అన్ని పథకాలు అందిస్తాం : ఎంఎల్ఏ జారె

**దమ్మపేట రూరల్, జనవరి27 ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పథకం కోసం ఎవరైతే యాదవులు కష్టనష్టాల కోర్చి, ఆభరణాలు తాకట్టులు పెట్టి గొర్రెల సబ్సిడీ పథకం కోసం డిడిలు చెల్లించి మోసపోయారో వారికి తిరిగి ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వందశాతం న్యాయం చేస్తానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట ఇచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక మల్లారం రైతువేదిక లో ఏర్పాటు చేసిన యాదవ సంఘ క్యాలండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా ఎంఎల్ఏ కు యదవ సంఘం మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనెబోయిన శ్రీనివాసరావు శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఏ మాట్లాడారు. నీతి,నిజాయితీలకు మారుపేరుగా ఆనాడు మహాభారతంలో శ్రీకృష్ణ వంశంలో జన్మించిన యాదవులకు ఈ కాంగ్రెస్ ప్రజా పాలనలో న్యాయం చేకూరుతుందని అన్నారు. ముఖ్యంగా అశ్వారావుపేట నియోజకవర్గం గిరిజన వర్గానికి కేటాయించ బడినప్పటికీ అడవిలో తరచుగా యాదవులు, గిరిజనులు వారి



వారి కులవృత్తిరీత్యా సత్సంబంధాలను కొనసాగిస్తున్నారన్నారు. విద్య, వైద్యం విషయాలకొస్తే ఆ రెండూ విషయాలు రెండు కళ్ళు లాంటివని నిరుపేదలకు ఆ రెండూ అత్యంత కీలకమైనవని అన్నారు. ఇప్పుడిప్పుడే మారుమూల పల్లెల్లో ఉన్న యాదవులందరూ రాజకీయంగా చైతన్య వంతులవుతున్నారని అన్నారు. ఏ మాత్రం అవకాశం ఉన్నా అర్హతకలిగిన ఏ యాదవ సోదరీ సోదరులైన రాజకీయ, విద్యా, వైద్య అవసరాలకోసం తనను ఎప్పుడైనా సంప్రదించవచ్చునన్నారు.

**గతంలో నన్ను ఎలా పలకరించారో.. అలాగే అన్నా అని పిలవండి :**

నేను ఎంఎల్ఏ కాకముందు నన్ను ఎలా పిలిచి ఆప్యాయతానురాగాలు పంచారో అదేవిధంగా ఇప్పుడు ఎంఎల్ఏ అయిన తర్వాత కూడా అదే చనువుతో అందరూ వ్యవహరించాలన్నారు. ఎంఎల్ఏ ఐతే పెద్ద గొప్పేమీ కాదని, ప్రజలకు సేవ చేయడానికి అది ఒక రాజకీయ ప్రతినిధిగా చట్టసభలలో ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశాన్ని ప్రజలు ఇవ్వడమే అన్నారు. నేను ఎంఎల్ఏ గా ఐతే ఎవరైతే తమకు న్యాయం జరుగుతుందని భావించారో వారికి అన్ని సమయాలలో నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పశువుల కోసం, గొర్రెల కోసం యాదవులు అడిగిన ప్రభుత్వ భూమిని అతి త్వరలోనే అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంతైతే అవకాశం ఉంటుందో అంతంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటానని, ఎప్పుడు అర్ధరాత్రి, అపరాత్రి తేడా లేకుండా తన క్యాంపు కార్యాలయానికి ఫోన్ చేసినా సమాచారం అందుకున్న అర్ధగంటలోనే స్పందిస్తా నన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన అవకాశం కాబట్టి ప్రజలకు సేవ చేయడానికే ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొడగాని పరమేష్ యాదవ్,కార్యదర్శి వల్లెపు యాకయ్య,టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా నాయకులు గోసి రామారావు, అల్లాడి పుల్లారావు,మండల అధ్యక్షుడు జోనెబోయిన శ్రీనివాసరావు, కార్యదర్శి నూనె శ్రీనివాసరావు,రాచూరి వేణుగోపాల్, గోపాలరావు,మల్లాది గంగరాజు, చక్కిరాల మల్లేశ్వరరావు, మానికల సుబ్బారావు,దొడ్డకుల పృద్వీరాజ్,బొట్టా సత్యనారాయణ,మాదాను శ్రీనివాసరావు, ప్రశాంత్, సాయిల నర్సి,గోళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# వైద్య సిబ్బంది నిర్వాకంతో తల్లీ బిడ్డల మృతి

### - తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, జనవరి 27 - ప్రభాతవార్త:** పట్టణంలోని రామవరంలో ఉన్న మాతాశిశు సంరక్షణ వైద్యశాలలో ఈ నెల 24వ తేదీన మంగళవారం తల్లిబిడ్డల మృతికి కారణమైన విషాద సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు.



సీఎం రేవంత్‌రెడ్డికి, సంబంధిత అధికారులకు ఒక లేఖ ద్వారా తెలియజేశారు. పురిటి నొప్పులతో ప్రసవానికి వచ్చిన చింతల సింధు (23) మాతా శిశు కేంద్ర వైద్య సహాయం అందించడంలో సిబ్బంది అలసత్వం వల్ల ప్రసవానంతరం తల్లిబిడ్డ ఇద్దరూ మరణించారని సాంబశివరావు ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో భద్రత భరోసా కల్పించడంలో వైద్య సిబ్బంది అలసత్వ ప్రదర్శిస్తున్నారని, ఈ సంఘటన ప్రజలలో ప్రభుత్వ వైద్యశాలలపై అపనమ్మకాలను పెంచే ప్రమాదం ఉందని సాంబశివరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మృతురాలి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



## అనుమతులను రద్దు చేయాలంటూ కలెక్టర్‌కు నివేదిక

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామసమీపంలో సర్వే నెంబర్ 35/1పీలో నిబంధనలకు విరుద్ధంగా మహ లక్ష్మి మినరల్స్ లైసెన్స్ జారీ చేసిన సంఘటనపై దుమ్ము గూడెం తహసిల్దార్ శనివారం విచారణ చేపట్టారు. నిబం ధనలకు విరుద్ధంగా ఏజెన్సీ ఏరియాలో ఏకపక్షంగా ఎలాం టి అనుమతులు లేకుండా వ్యవసాయ భూమిలో వ్యవసా యేతర పనులకు డిప్యూటీ డైరెక్టర్ మైండ్స్ అండ్ జియా లజీ జారీ చేసిన మినరల్ డీలర్ రిజిస్ట్రేషన్ లైసెన్స్ రద్దు చేయుట గురించి మినరల్ రూల్స్ 2000 ప్రకారం తదు పరి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు దుమ్ము గూడెం తహసిల్దార్ శనివారం ఒక నివేదికను పంపించారు.

## నిలిచిపోయిన ఎల్ఎల్‌రోడ్డు పనులు ప్రారంభం

### -అటవీ అనుమతులు లేక గతంలో రెండు కిలోమీటర్లు ఆగిన రోడ్డు పనులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని రెండవ అతిపెద్ద రహదారి ములకపాడు టూ కొత్తపల్లి ఆర్ అండ్ బీ రోడ్డు విస్తరణ పనులు ఇటీవల జరిగాయి. కాగా మధ్యలో ఉన్న ఆర్లగూడెం టూ లచ్చిగూడెం గ్రామ శివారు వరకు అటవీ అనుమతులు లేక రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. 20 కిలోమీటర్ల మేరకు సుమారు రూ.20కోట్ల నిధులతో ఇటీవల ఈ రోడ్డు విస్తరణ పనులను ఆర్ అండ్ బీ అధికారులు చేపట్టారు. రోడ్డు విస్తరణ



పనులు దాదాపు పూర్తి అవ్వగా అటవీ అనుమతులు లేక రెండు కిలోమీటర్ల మేర మధ్యలో రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. ఈ లోగా ఎన్నికలు రావడంతో అధికారులు రోడ్డు పనులను నిలుపుదల చేశారు. కాగా అటవీ అను మతులు రాకపోవడంతో పాత రోడ్డుపైనే నిర్మాణ పనులను అధికారులు మొదల పెట్టారు. పాత రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి పనులను మొదలుపెట్టారు. ఈ రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఏజెన్సీలోని అనేక గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం అందు బాటులోకి వస్తుంది.

# చొప్పదండి వార్త



## చిన్నారుల్లో ప్రతిభ అమోఘం

### -గురుదేవ్ విద్యాలయ వార్షికోత్సవంలో ప్రిన్సిపాల్ హెచ్.జీ.వీ.ప్రసాద్

**చర్ల, ప్రభాతవార్త :** చిన్నారుల్లో అపారమైన ప్రతిభా పాటవాలు దాగి ఉన్నాయని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని గురుదేవ్ విద్యాలయ ప్రిన్సిపాల్ హెచ్‌జీవీ గిరిప్రసాద్ అన్నారు. గురుదేవ్ విద్యాలయం వార్షికోత్సవం పాఠశాల ప్రాంగణంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం ముగింపు కార్యక్రమంలో ఆయన విద్యార్థిని, విద్యార్థునుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాలలో ఉన్నంత వరకు ఉత్తమ విద్యతో పాటు క్రమశిక్షణను నేర్పిస్తామని అదేవిధంగా ఇంటిదగ్గర కూడా తల్లిదండ్రులు పిల్లలు మంచి క్రమశిక్షణ అలవర్చుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. రెండు రోజుల పాటు పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు వేసిన నృత్యాలు, పాటలు, వివిధ వేషధారణలు పలువురిని అలరించాయని అన్నారు. పాఠశాల స్థాపించిన అనతికాలంలోనే మంచి ఆదరణ పొందిందని, అందుకు కృషిచేసిన పాఠశాల ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. చిన్నారుల్లో మంచినైపుణ్యం దాగి ఉందని, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారి ఉన్నతికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీఐజీ సుమతిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** శనివారం ఐటీసీ విశ్రాంతి భవనంలో జిల్లా కు విచ్చేసిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు బీ.సుమతిని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా మొక్కను అందించి ఘనస్వాగతం పలికారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నెలకొన్న పలు అంశాలపై చర్చించారు.



## చెకుముకి ప్రతిభ పరీక్షల్లో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రైవేటు స్కూల్ మండల స్థాయిలో ప్రథమ బహుమతి లిటిల్‌ఫ్లవర్స్ హై స్కూల్ మెడికల్ కాలనీ, ద్వితీయ బహుమతి లిటిల్‌ఫ్లవర్స్ హై స్కూల్ తాతగుడి సెంటర్ విద్యార్థిని, విద్యార్థులు సాధించడం పట్ల లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్య కరస్పాండెంట్ మాగంటి శ్రీనివాసవరప్రసాద్, మాగంటి రమేష్‌బాబు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఇటువంటి టాలెంట్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. ముందు ముందు కూడా ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొని తమ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చునని, కనుక విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టిఎస్ ఎంఆర్పిఎస్ సమీక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త.

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 29న సాయంత్రం 3గంటలకు ఎంఆర్పిఎస్ సమీక్ష సమావేశం జరుగనున్నట్లు ఎంఆర్పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోంఢ్ర శంకర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన మాదిగ ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. గత 30 సంవత్సరాల నుంచి ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాట ఉద్యమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశం తేల్చ లేకపోయారని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అంశాన్ని సున్నితంగా పరిశీలించి, ఎబిసిడి వర్గీకరణను కేంద్రం నియమించిన కమిటీ కాలయాపన చేయకుండా పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపాలని కోరారు. దీంతో ఎస్సీలలో ఉన్న 59 ఉపకులాలకు మేలు



జరుగుతుందని కోంఢ్ర శంకర్ మాదిగ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ రేగుల స్వామి, మాతంగి శంకర్, వడ్లూరి తిరుపతి, గాజుల సురేందర్, పులిపాక సంపత్, పల్లె ప్రేమ్‌కుమార్, పల్లె శ్రీనివాస్ తదితరులున్నారు.

# క్షయ వ్యాధి నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



క్షయవ్యాధి నివారణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా క్షయ వ్యాధి ఫోరం, చైల్డ్ డెత్ రివ్యూ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ బొగ్గు గనుల ఏరియా ఓపెన్ కాస్ట్, రామగుండం ఏరియాలో సర్వే నిర్వహించాలని ఆదేశిస్తూ, రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రి చెమటలు పట్టడం ఉన్న వారు తప్పకుండా క్షయ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని, జీరో క్షయకేసులు ఉన్న గ్రామాలను టిబి ముక్త్ గ్రామాలుగా గుర్తింపు వచ్చునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్‌కె.ప్రమోద్ కుమార్, జడి ్వ సిఇఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి.కృపాబాయి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ రవీందర్, ఐఆర్‌సిఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్, ఐఎంఎ సెక్రటరీ సెక్రటరీ డాక్టర్ ప్రణీత్, అడిషనల్ డిఆర్‌డిఎ సునీత, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్.శ్రీదేవి, న్యాయవాది డివిఎస్ మూర్తి, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డిపిపిఎం కె.ప్రభాకర్, ఎంపిహెచ్‌ఇఓ పి.రవీందర్ తదితరులున్నారు.

# అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**– రాత్రి పది గంటల నుంచి ఉదయం 5గంటల వరకు...**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మట్టి మాఫియా చేస్తున్న బెదిరింపు నుంచి తనను రక్షించాలని పెద్దపల్లికి చెందిన మట్టి వ్యాపారి సానికొమ్మ రాంరెడ్డి అధికారులను కోరారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాంరెడ్డి మాట్లాడారు. పెద్దపల్లి మండలం మద్దికుంట గ్రామ శివారులోని సర్వే నెంబర్ 390లో మూడెకరాల 34గుంటల్లో ప్రభుత్వ అనుమతులను పొంది మట్టి క్వారీ నడిపిస్తున్నట్లు తెలిపిన ఆయన, ఎలాంటి అనుమతులు లేకున్న కొంత మంది వ్యక్తులు రాత్రి 9గంటల సమయం నుంచి 5గంటల వరకు ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘించి, కొంత మంది అక్రమ మట్టి వ్యాపారులు రాత్రి వేళల్లో జెసిబిలతో పెద్ద ఎత్తున మట్టి తీస్తూ లారీలలో ఓవర్ లోడుతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడు



తున్నారని వివరించారు. ప్రభుత్వానికి వే బిల్లులు చెల్లిస్తూ, రాయల్టీ కడుతూ వ్యాపారం చేసుకుంటున్న తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై సంబంధిత అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని వాపోయాడు. జిల్లా అధికారులు ఇప్పటికైనా అక్రమ మట్టి వ్యాపారం చేస్తున్న వ్యక్తులపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరాడు.

# నేడు కుర్మపల్లి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు వేలాదిగా జనం తరలి రావాలి

**– అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, బొంకూరి మధు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం కుర్మపల్లిలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రజలు తరలి రావాలని అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు కార్యక్రమం మొదలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, పార్లమెంట్ సభ్యుడు వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్ హాజరువుతారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్ ఇండిబిల్లి రవీందర్ కుమార్, మాటూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం సాధనలో భాగంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ని పలు సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందించి విన్నవించారు. తమ ద్వారా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ని హైదరాబాద్‌లోని సెక్రటేరియట్లో కలిసి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని అందించారు. దీనికిమంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే ముఖ్యమంత్రితో చర్చించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్, మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, మున్నూరు కాపు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, వివిధ సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల నమస్తే తెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావు తల్లి ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మరణించింది. శనివారం పెద్దపల్లి జడ్పిచైర్మన్ పుట్ట మధూకర్ నమస్తే తెలంగాణ దినపత్రిక పాత్రికేయుడు దేవర్నేని శ్రీధర్ రావుతోపాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాత్రికేయుడు శ్రీధర్‌రావుతోపాటు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, మాజీ ఎంపిపి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు, నాయకులు సతీష్, చల్ల సమ్మయ్య తదితరులున్నారు.

# జపాన్ నర్సింగ్ ఉద్యోగ అవకాశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాల అవకాశం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జపాన్ నర్సింగ్ ఉద్యోగాల కోసం 22 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం, ఎఎన్ఎం డిప్లమా హోల్డర్లు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి నెలకు లక్షా 50వేల నుంచి లక్షా 80వేల వరకు అందించబడుతుందని, ఇతర వివరాలకు 8919047600, 9573945684, 6302292450 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు ఆ ప్రకటనలో తెలిపారు.




# కోవర్టులపైన చర్యలు తీసుకొని కార్యకర్తలకు అండగా ఉండాలి

## మంత్రి శ్రీధర్‌బాబును కలసిన మంథని కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజకీయ ముఖచిత్రం మారటంతో కొంతమంది గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారం అనుభవించి కాంగ్రెస్ ప్రభుత్ వ్యం అధికారంలోకి వచ్చిన వెంటనే బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి మారే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారి దూరంగా పెట్టాలని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు ఇవ్వాలని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబును మంథని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కోరారు. శనివారం మంథని నుండి దాదాపు 30 మంది కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మంత్రి శ్రీదర్‌బాబును కలువటానికి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు మంథని ప్రాంతంలో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన వారికన్న ముందు బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వారు ముందుంటూ తాము అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని చెప్పుకుంటున్నారని వారు మం త్రి దృష్టికి తీసుకవచ్చారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి ద్రోహం చేసేవిధంగా వ్యవహరించిన వారిని గుర్తించి వారిపైన తగుచర్యలు తీసుకోవాలని వారు కోరినట్లు తెలిసింది. నియోజకవర్గం వారిగా త్వరలో భర్తీ చేయనున్న



నామినేటెడ్ పోస్టుల విషయంలో పార్టీలో గత పదిసంవత్సరాలు కష్టపడి పనిచేసిన సీనియర్ కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వాలని వారు కోరినట్లు తెలిసింది. కాగా కాం గ్రెస్ నాయకులు, కార్యకర్తలు చెపి ్పన అన్నివిషయాలు సానుకూలంగా విన్న మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు సరైన విధంగా గుర్తింపు ఉంటుందని అదేవిధంగా ఎన్నికల సమయంలో పార్టీకి ద్రోహం చేసిన వారిపైన తప్పకుండా చర్యలు ఉంటాయని కార్యకర్తలకు హామి ఇచ్చినట్లు తెలిసింది. మంత్రి శ్రీధర్‌బాబును కలువటానికి వెళ్లిన వారిలో మండల ప్రచార కన్వీనర్ మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ సర్పంచ్‌లు సీమంతుల ఓదెలు, మాదరవేన పర్వతాలు, ఊదరి ఓదెలు, నాయకులు ఎరుకల ప్రవీణ్, ఊదరి శంకర్, కుడుదుల వెంకన్న, వేల్పుల రాజు, పేరవేన లింగయ్యయాదవ్, మంథని కరుణకృష్ణ తదితరులు ఉన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో శాస్త్రుల్లపెద్దచెరువుకు నీటి విడుదల

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాస్త్రుల్లపల్లి పెద్దచెరువు ఆయకట్టు చివరిభూములకు సాగునీరు అందించేందుకు వీలుగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ అధికారులు శనివారం కాలువద్వార నీటిని విడుదల చేశారని ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం తెలిపారు. రబీపంటకు సాగునీరు అవసరమయ్యే విధంగా కాలువ ద్వార నీటిని అధికారులు విడుదల చేశారని ఈ నీటితో పెద్దచెరువు ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు అందుతుందన్నారు. తమ విజ్ఞప్తి మేరకు మంత్రి శ్రీదర్‌బాబు నీటిని విడుదల చేయించినందుకు ఆయకట్టు రైతులు కృతజ్ఞ తలు తెలిపారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో క్షీణిస్తున్న పర్యావరణం

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఈ-వ్యర్థాలపై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని క్షీణింపచేసి ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమస్యలు సృష్టిస్తున్నాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ-వ్యర్థాల సెమినార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం 2 మిలియన్ టన్నులకు పైబడి ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్న భారతదేశంతో సహ ఈ-వ్యర్థాలు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ పర్యావరణ మరియు ప్రజారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ-వ్యర్థాల రిసోర్స్ పర్సన్ స్వప్న మాట్లాడుతూ భవిష్యత్తులో పెను ముప్పుగా మారే ఈ-వ్యర్థాల మేనేజ్‌మెంట్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ ప్రభావాలను తగ్గించే దిశగా కళాశాల ప్రాంగణంలో ఈ-వ్యర్థాల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని




సూచించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ల్యాండ్‌ఫిల్‌లో విసిరినప్పుడు వాటి విష పదార్థాలు భూగర్భ జలాల్లోకి ప్రవేశించి, భూమి మరియు సముద్ర జంతువులపై ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దాస్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ అంజనేయులు, కెరీర్ గైడెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయం కు చెందిన విద్యార్థులు రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పాటల పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన అంకం సతీష్ తన కుమారుడు రితేష్ జన్మదినం పురస్కరించుకుని బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు లంచ్ బాక్సులు, గ్లాసులు, పెన్నులను అందించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల దయానంద్ తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగహన

పెగడపల్లి - ప్రభాతవార్త :



పెగడపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో రోడ్డు భద్రతపై జగిత్యాల జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పెగడపల్లి ఎస్ఐ సతీష్ విద్యార్థులకు శనివారం అవగహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధను, పాటించవల్సిన నియమాలు వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది సంపత్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి 33కేవి బస్‌బార్ మెయింటనెన్స్ కారణంగా ఆదివారం రుద్రంగిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఎఈ మహేష్ ప్రకటనలో తెలిపారు. బస్‌బార్ మెయింటనెన్స్ కారణంగా రుద్రంగిలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని సెస్ ఎఈ మహేష్ కోరారు

## క్రికెట్ పోటీని ప్రారంబించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తెలంగాణ స్పోర్ట్ పిల్స్ మేకింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్ వారి ఆద్వర్యంలో మండలంలోని మహత్మనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజమని,గెలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని ఓడినవారు విజయం సాదించేవరకు ప్రయత్నం చేయాలని అన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో నో బ్యాగ్ డే అక్టివిటీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం రోజున నో బ్యాగ్‌డేని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్షేత్ర పర్యటనలో భాగంగా గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి విధుల గురించి వివరించి అవగాహన కల్పించారు. అలాగే ఇంకుడుగుంత, వాటి ఏర్పాటు విధానాలు, నర్సరీ, ఆలయాల సందర్శన నిర్వహించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునావత్ రాజు, కార్యదర్శి మురళి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 30న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగంలో వివిధ ఉద్యోగాల కల్పనకై ఈనెల 30న జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నందున ఆసక్తి గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. పేటిఎం లో 100, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో 15 మార్కెటింగ్, ఎగ్జిక్యూటివ్ లా ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని, ఆయా ఉద్యోగాలలో చేరేందుకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని రెండవ అంతస్తు 218 నెంబర్ గదిలో జరిగే జాబ్ మేళాలో అభ్యర్థులు తమ పూర్తి అర్హత సర్టిఫికెట్లతో 30న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు పాల్గొనాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే సతీష్ ధ్వజమెత్తిన జడ్పీటీసీ గీకురు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ధ్వజం

చిగురుమామిడి, ప్రభాతవార్త

మాజీ శాసన సభ్యులు ఒడితెల సతీష్‌కుమార్‌కు రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, పరిపాలన విధానం పట్ల వారికి ఏం అవగాహన ఉందో స్థాయికి మించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నదని, ఈ నెల 30లోగా నూతన గ్రామపంచాయితీ కార్యాలయ భవనాలను ప్రారంభోత్సవం చేయకపోతే ఆయా గ్రామాల సర్పంచ్‌లే ప్రారంభించుకుంటారని అనడం, మీ మాటలకు భయపడి వెంటనే ప్రారంభోత్సవం చేయబోమని, గత తొమ్మిది సంవత్సరాల నుండి మీకు సర్పంచ్‌ల మీదలేని ప్రేమ హఠాత్తుగా ఎందుకు పుట్టుకు వచ్చిందని జడ్పీటీసీ గీకురు రవీందర్ శనివారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. వీరు మాట్లాడుతూ గత మీ ప్రభుత్వ పరిపాలన హయాంలో జీపీ బిల్డింగ్ నిర్మాణాలు ఎందుకు త్వరగా పూర్తి చేయించలేకపోయారని, మా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హైదరాబాద్‌కు ఇంచార్జ్‌గా ఉన్నాడని అన్నటువంటి సతీష్‌కుమార్‌కు అసలు దిమాగ్ ఉన్నదా ? తొమ్మిది సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్న సతీష్‌కుమార్‌కు ఇంచార్జ్ మంత్రులు ఎక్కడ ఉంటారో కూడా తెలియక మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలు మిమ్మల్ని ఓడించి అయిదు సంవత్సరాల పాటు విశ్రాంతి తీసుకోమన్న విషయాన్ని మరిచిపోయి తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి అవాక్కులు, చవాక్కులు పేల్చితే ఊరుకునే ప్రసక్తి లేదని, బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుని మరణించిన సర్పంచ్ కుటుంబాల ఉసురు మీ బీఆర్ఎస్ పార్టీకి తగలదా ? నియంతృత్వ పరిపాలనకు చరమ గీతం పాడిన ప్రజా తీర్పును అప్పుడే మరిచిపోతున్నారా అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, నాయకులు చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీన్‌కుమార్, పోలు స్వప్నలు ఆరోపించారు. మీరు ఎన్ని కూతలు కూసినా ప్రజాపాలనలో భాగమైన ఆరు గ్యారంటీల హామీల అమలు తప్పక చేసి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, పూల లచ్చిరెడ్డి, వంగ కనుకయ్య, కాటం సంజీవరెడ్డి, కోనేటి రాములు, గుజ్జుల తిరుమల్‌రెడ్డి, ఎండీ శాబొద్దిన్, పచ్చిమట్ల జగన్, సంజీవ్, సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేటలో గ్రామ పంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్రప్రజల ఆశీర్వాదంతో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దిగ్విజయంగా సుమారు యాభై రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా అదే విధంగా పడిపోయిన నన్ను లేపి ఎమ్మెల్యేను చేయడంతో నేను ఇప్పుడు ప్రభుత్వంలో విప్ కూడా ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్షగా భావిస్తూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా ఉంటానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.నేను సేవకుడిలా ఉంటానని ఆంజనేయ స్వామి,బ్రహ్మం గారిగుడి ముందు ప్రమాణ పూర్తిగా చెబుతున్నానని లక్ష్మణ్‌కుమార్ అభయం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేడా.సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామానికి చెందిన మంచాల మనీష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,సర్పంచ్ సత్తమ్మ గంగారాం,కమలాకర్‌రావు,సదానందం,రామ్‌రెడ్డి,శ్రీకాంత్,తుక్కన్న,మధు, అజయ్,తిరుమలనాథ్,తదితరులు ఉన్నారు.తిప్పన్నపేట్ గ్రామ మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్,నానమ్మ రౌతు నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా వారికుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,నాయకులు నక్కల రవీంధర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ బోనగిరి నారాయణ,తదితరులు ఉన్నారు.అనంతరం చల్‌గల్ గ్రామానికి చెందిన మాజీ ఎఎంసి డైరెక్టర్ పులిశెట్టి శ్రీనివాస్,మామా కోల భూమయ్య,మరణించగా వారికుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.హస్నాబాద్ గ్రామానికి చెందిన అబ్బాడి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.వెంట మాజీ చైర్మన్ దామోదర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎంపిటిసి దమ్మ మల్లారెడ్డి,నాయకులు వెంకట్ రాజం,సాయి చరణ్,నవీన్,కొప్పు మహేష్,పూర్ణ చందర్,విఘ్నేష్,సాయి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.అలాగే అర్బన్ మండల ధరూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ తాళ్లపల్లి లక్ష్మణ్‌రావు తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ ప్రభాకర్,కో ఆప్షన్ కుతుబొద్దిన్,నాయకులు సత్యనారాయణరావు ఉన్నారు.



## గుల్లపేట గ్రామంలో హైస్కూల్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పిల్లల అవసరాలు విద్యపై అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడంతో టీచింగ్ స్టాఫ్‌తో మాట్లాడి సంఖ్య తక్కువ ఉండడానికి కారణాలు తెలుసుకున్నారు.అనంతరం స్కూల్ హెడ్‌మాస్టర్ ఉదయం 10 గంటలకు దాటినా స్కూల్‌కు రాకపోవడంతో స్కూల్ టీచర్ స్టాఫ్ సరిగా లేకపోతే విద్యార్థులు ఎలా వస్తారని అడిగారు.ఉన్నత అధికారులతో స్కూల్ టీచింగ్ స్టాఫ్: సమస్యలపై,ఇతర మౌలిక సదుపాయాలు మూత్రశాలలు సమస్యలపై ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు.త్వరలోనే విద్యార్థులకు మొదట మూత్రశాలల సమస్యల పరిష్కరింపచేస్తానని



నూతన నిర్మాణాన్ని చేపిస్తానని తెలిపిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ఆహ్వానపత్రిక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి నివాసంలో కలసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి.ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి తన కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.వెంట పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి ఆనంద్‌రావు ఉన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ పత్రాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొని మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ధృవపత్రాలను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ సంజయ్‌కుమార్,రాధిక.ఈ కార్యక్రమంలో నాయకులు టివి సూర్యం,అశోక్‌రావు,జిడిగే పురుషోత్తం,ధనంజయ్,వెంకటేశ్వరరావు,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఎజెండగా పనిచేయాలి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలో మేడిపల్లి సత్యం శనివారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.తిప్పాయపల్లిలో 20 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన గోధుమను టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీంధర్‌రావుతో కలిసి భూమిపూజ చేశారు.అనంతరం కొడిమ్యాల మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై మాట్లాడుతూ అధికారులు ప్రతినిధులు అభివృద్ధి ఎజెండగా పని చేయాలని ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలు తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అభివృద్ధిపనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గుల్లపేట గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పర్యటన గుల్లపేట గ్రామంలో రోడ్స్ చెక్‌డ్యామ్ మరమ్మత్తుల పనులను అధికారులతో పరిశీలించారు.అధికారులను మరమ్మత్తుల పనులకు అంచనా వ్యయం రూపొందించి పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.

## రాజన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తులు



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు శ్రీనివాస్ రావు మాధవిలు దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం వద్దకు చేరుకున్న వారికి జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, వేములవాడ సిరిసిల్ల న్యాయమూర్తులు పూలమొక్కలు, పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. దర్శనం కోసం ఆలయంలోకి చేరుకోగానే, ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఈఓ కృష్ణ ప్రసాద్, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు.

# ఖచ్చితమైన తుది ఓటరు జాబితా సిద్ధం చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్





**కరీంనగర్, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల కొరకు కచ్చితమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చొప్పదండి నియోజకవర్గం బిఎల్ఓలతో తుది ఓటరు జాబితా సిద్ధం చేయడంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమావేశాననఇన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో తప్పులు, పొరపాట్లకు ఆస్కారం లేని తుది ఓటరు జాబితాను సిద్ధం చేయడం కొరకు బిఎల్ఓలు కృషి చేయాలని తెలిపారు. బిఎల్ఓలు బదిలీ అయిన ఓటర్లను గుర్తించినట్లయితే స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి దానిని ధ్రువీకరించిన తర్వాత జాబితా నుండి వారి వివరాలు తొలగించాలని తెలిపారు. ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి ఓటరు బదిలీ అయినట్లయితే వారికి ఫామ్-6 ఇవ్వకూడదని తెలిపారు. ఎస్ఎస్ఆర్, ఏఎస్‌టిలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని, అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన వారందరూ నూతన ఓటర్లుగా నమోదు కాబడేలా చూడాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 90 సంవత్సరాల వయస్సు ఓటర్లను సమీక్షించుకోవాలని, జాబితా నుండి అర్హుడైన ఒక్క ఓటరు వివరాలు కూడా తప్పిపోకుండా జాగ్రత్తగా చూడాలని తెలిపారు. 2 కిలోమిటర్ల పైబడి దూరంలో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లయితే వాటి వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, విద్యుత్ మొదలగు అన్ని సౌకర్యాలు ఉండేలా పరిశీలించాలని, ఇంకా ఏవైన అవసరమని గుర్తించినట్లయితే వెంటనే దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు గుర్తించినట్లయితే వెంటనే వాటిని సరి చేయాలని తెలిపారు. హోం ఓటింగ్ కొరకు దివ్యాంగుల, వయోవృద్ధుల వివరాలు సేకరించుకొని సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం బీఎల్ఓలు పాల్గొన్నారు.

## హోం మంత్రి అమిత్ షా కరీంనగర్ పర్యటన వాయిదా

### - అత్యవసర పనులవల్లే పర్యటన వాయిదా పడింది

### - బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ఆదివారం మధ్యాహ్నం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కరీంనగర్ పర్యటన వాయిదా పడిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. అత్యవసర కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొనాల్సి ఉన్నందున కరీంనగర్‌లో ఆదివారం మధ్యాహ్నం జరగాల్సిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం వాయిదా వేయడం జరిగిందని, తదుపరి సమావేశ వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేశారు.

# విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మానకొండూర్, ప్రభాతవార్త :** విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా ఉపాధికారి కే.మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో అమ్మిగల్ల సరిత అనే మహిళ ఇటీవల విషజ్వరంతో చికిత్స పొందుతూ మృతిచెందగా, వైద్యసిబ్బంది ఇంటి పరిసర ప్రాంతాలను గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని డ్రైనేజీ, ఇంటింటా పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవిస్తారని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అనారోగ్యానికి గురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజునాయక్, సూపర్వైజర్ సరోజ, ఆశావర్కర్లు సరితి, రోజా, శోభ, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణాపై సమీక్ష



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎంకార్యాలయంలో ఏరియాలోని అన్ని విభాగాల అధికారులతో జిఎం చింతల శ్రీనివాస్ శనివారం సమీక్ష నిర్వహించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, గనులలో అవసరమైన మేటిరియల్, రక్షణ, సివిల్ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఏరియా ఇంజనీర్ రాంమూర్తి, ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణ, ఏజంట్ బి.సైదులు, జిడికె ఓసిపి 5 పిఓ కె.చంద్రశేఖర్, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, డిజిఎం టిటిసి వెంకట రమణ, పర్చేస్ అధికారి శ్రీనివాస్, మెనేజర్స్ నెహ్రూ, రమేష్ కుమార్, తిరుపతి, ఎస్ఇ ఈఅండ్ఎం దాసరి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

### కొండగట్టు అంజన్న దర్శనానికి

# బారులు తీరిన భక్తులు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం భక్తుల రద్దీతో పోటెత్తింది. శనివారం వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క జాతర సమీపిస్తున్నందున తమ మొక్కులు చెల్లించుకునేందుకు వేల సంఖ్యలో కొండపైకి భక్తులు రావడంతో పాటు వాహనాల రద్దీతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి. కాగా బేతాళ స్వామి ఆలయం నుండి క్యూలైన్ ల వరకు శ్రీ స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. శ్రీ స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది. కాగా ఆలయంలో భక్తుల రద్దీతో పాటు పార్కింగ్ సమస్య తలెత్తడంతో భక్తులు అవస్థలు పడాల్సి వచ్చింది. అధికారులు తగిన ఏర్పాట్లను చేయకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్మార్ట్ సిటి పనుల్లో పురోగతి కనబరచాలి



### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, ప్రభాతవార్త:** నగర అభివృద్ధిలో భాగంగా అసంపూర్తిగా ఉన్న పనులలో పురోగతిని కనబరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్మార్ట్ సిటీ పనుల ప్రగతిపై మున్సిపల్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీలో భాగంగా ఇదివరకే ప్రారంభించిన పనుల్లో పురోగతిలో ఉన్నవి, టెండర్ దశలో ఉన్నవి, ఇంకా ప్రారంభ దశలో ఉన్న వాటి వివరాల జాబితాను రూపొందించి అందించాలని సూచించారు. పనుల్లో ఆలస్యం కాకుండా ఉండాలని, గుత్తేదారులు పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనులను ఆలస్యం చేసినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే మరొకరితో పనులను పూర్తి చేయించాలని తెలిపారు. చివరి దశకు చేరుకున్న వాటిని త్వరగా పూర్తిచేయాలని, అదేవిధంగా ప్రాధాన్యతను బట్టి పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. ఎస్టిమేషన్, మెజర్‌మెంట్‌లలో పొరపాట్లు జరగకుండా అధికారులు పరిశీలించి, ధృవీకరించాలని, ఎవైన పొరపాట్లు జరిగినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఇతర మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు సుల్తాన్‌పూర్‌కు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు రాక



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావులు హాజరవుతారని మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఎలిగేడు ఎంపీడీవో బద్రి శ్రీనివాసమూర్తి తెలిపారు.